
మనం
కృష్ణా / గుంటూరు
ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు
ఆదివారం | 13 | సెప్టెంబర్ | 2026 | పేజీలు: 11



## 17న కలెక్టరేట్‌లో... ఇండస్ట్రియల్ బిజినెస్ మీట్

వ్యాపార సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక

కొత్తగా వ్యాపారం ప్రారంభించాలని భావిస్తున్న ఔత్సాహికులు

కలెక్టర్ డీకే బాలాజి

7లో





# బీసీల ఆత్మగౌరవం పెంచేలా చంద్రబాబు పాలన

ఆత్మగౌరవం పెంచేలా రక్షణ చట్టానికి మెరుగులు

స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతాం

గొడ్డలి పార్టీ హయాంలో బీసీ రిజర్వేషన్ల కుదింపు

రెండేళ్ల కూటమి పాలనలో 90 శాతం హామీల అమలు

చంద్రబాబు పాలనతో ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నాం

జగన్‌లో స్థానిక ఎన్నికల ఓటమి భయం: మంత్రి సవిత

విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో బీసీ రక్షణ చట్టంపై అవగాహ సదస్సు

పాల్గొన్న బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు

పి.మీరాహుస్సేన్ ఖాన్

6లో

-విజయవాడ, మనంబ్యూరో

## మట్టి వినాయకుని పూజించండి



పర్యావరణాన్ని కాపాడండి

ప్రతి ఒక్కరూ సొంత బాధ్యతగా భావించాలి

నిర్దేశిత ప్రదేశాల్లోనే నిమజ్జనం చేయాలి

కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ

9లో

# విజయవాడలో డ్రెయిన్లలో సిల్ట్ తొలగింపు ముమ్మరం




7లో

రూ.600 కోట్లతో స్టాం వాటర్ డ్రైనేజీ పనులు

వర్షపు నీటి పారుదల వ్యవస్థ మరింత మెరుగు

మంత్రి నారాయణ

## శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్న వితరణ



**గాంధీనగర్, సెప్టెంబర్ 12(మనం న్యూస్):** శ్రీ గోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీ బాబు ఆధ్వర్యంలో శనివారం కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పూజ కార్యక్రమం అనంతరం పాత గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. గత ఆరు సంవత్సరాలుగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాత పరిమికాయల నిర్వాణ కృష్ణ సహకారంతో అన్నవితరణ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్, గద్దల ధనలక్ష్మి, దత్తి జ్యోతి, పబతి కృష్ణ, యర్రంశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మొగులూరు గ్రామ వైయస్సార్ పార్టీకి చెందిన 35 కుటుంబాలు టిడిపిలో చేరిక



**కంచికచర్ల సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** కంచికచర్ల మండల పరిధిలోని మోగులూరు గ్రామ వైయస్సార్ పార్టీకి చెందిన పది కుటుంబాల వారు వైయస్సార్ పార్టీని వదిలి నందిగామ నియోజకవర్గ శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ శ్రీమతితంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మొగులూరు గ్రామ ప్రధాన కూడలిఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీమతి తంగిరాల సౌమ్య వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తొలుత మొగులూరు గ్రామ ప్రధాన రహదారి పై ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీమతి తంగిరాల సౌమ్యకు మొగులూరు టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీమతి తంగిరాల సౌమ్య నూతనంగా పార్టీలో చేరినవారితో మాట్లాడుతూ పార్టీ బలోపేతానికే కాకుండా రేపు జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ విజయానికి సమిష్టిగా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు వెలగా తిరుపతరావు మొగులూరు సొసైటీ అధ్యక్షులు వెలగా రామకృష్ణ యూనిట్ ఇన్చార్జి గద్దె పవన్ కుమార్ గ్రామ పార్టీ అధ్యక్షులు వెలగ నరసయ్య వెలగా వెంకటేష్ బంక కోటి షేక్ మాలిక్ ఆదిపూడి శివగంగారావు బొల్లె పోగు చిన్న యేసు పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

## క్రాంతికుమార్ కుటుంబానికి న్యాయం చేయాలి

**▶▶ సీఐ నాగరాజును ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో అరెస్టు చేయాలని డిమాండ్**

**గాంధీనగర్ సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** దళిత యువకుడు పెరుపోగు క్రాంతికుమార్ ఆత్మహత్యకు కారణమైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఐ నాగరాజును ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద అరెస్టు చేయాలని వివిధ ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం విజయవాడ ప్రెస్క్లబ్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీహెచ్ విషరదన్ మహరాజ్, సయ్యద్ రఫీ, మాట్లాడుతూ క్రాంతికుమార్ కేసులో వంద రోజులు గడిచినా ఛార్జిషీట్ దాఖలు చేయకపోవడం, అరెస్టు చూపకపోవడం, ఫోరెన్సిక్ నివేదికను వెల్లడించకపోవడం పట్ల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఐ నాగరాజును కాపాడేందుకే దర్యాప్తులో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం క్రాంతికుమార్ కుటుంబానికి ఎక్స్గ్రేషియా, ఉద్యోగం, భూమి, పెన్షన్ తదితర ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న ఘటనలపై ప్రభుత్వం స్పందించాలని, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. క్రాంతికుమార్తో పాటు రాష్ట్రంలోని 25 మంది దళిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాలు జేఏసీగా ఏర్పడి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. హోంమంత్రి వంగలపూడి అనిత బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పాస్టర్ అజయ్కుమార్, రోహిత్, ఒగ్గు గవాస్కర్, కుంటుమర్తి ఓబులేసు, సాకే హరి, బొబ్బిలి వెంకటరాజు, సెట్టే సుజన్రావు, తప్పెట శివ, విజయుడు, విజయ్, తప్పెట హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## వెనకబడిన ప్రాంత ప్రజలు సమస్యలను పరిష్కరించాలి

**▶▶ మౌంట్ పోర్ట్ సోషల్ ఇన్స్టిట్యూట్ విద్యార్థిని ఈశ్వరి**

**గాంధీనగర్ సెప్టెంబర్ 12 మనం న్యూస్ :** స్లమ్ ప్రాంతాల్లో ఉన్న నగర ప్రజలు అనేక సమస్యలతో జీవిస్తున్నారని మౌంట్ పోర్ట్ సామాజిక సంస్థ (యం.ఎస్.ఐ) విద్యార్థులు తెలిపారు.శనివారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ పరిశుభ్రమైన, సురక్షితమైన, ఆరోగ్యకరమైన నగర నిర్మాణంలో మా వంతు పాత్ర పోషించేందుకు మౌంట్ ఫోర్ట్ సంస్థ చేయూత ఇస్తుందని,సంస్థ అధినేత బ్రదర్ వార్లన్ టెక్ నాథ్ కు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. స్లమ్ ప్రాంతాల నివాస పరిస్థితుల గురించి అవగాహన కార్యక్రమంలో భాగంగా సురక్షితమైన తాగునీరు, ప్లాస్టిక్ కాలుష్యం, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యం, దోమల సమస్యలతో పాటు మురికివాడల్లోని జీవన పరిస్థితులపై సంస్థ ప్రత్యేక దృష్టి సారిస్తూ విద్యార్థినీ విద్యార్థుల్లో అవగాహన పెంచడంతో పాటు, పరిష్కార మార్గాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు మౌంటు పోర్ట్ సోషల్ ఇన్స్టిట్యూట్ కృషి చేస్తుందని, నగరంలో 249 మంది పిల్లలు సభ్యులుగా ఉన్నారని, పిల్లల విద్యతో పాటు నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, హక్కులపై అవగాహన పెంపొందించేందుకు 10 స్టడీ సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. విజయవాడ నగరంలో ఈ వర్షాకాలంలో కొన్ని




స్లమ్ ప్రాంతాల్లో అధికారులు దృష్టి పెట్టి సరైన డ్రైనేజీ వ్యవస్థ ,సురక్షిత గృహాలు, వీధిలైట్లు మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని విద్యార్థులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ విద్యార్థులు ప్రశాంతి, నేహా, రవిత్రయని , భవాని, పల్లవి, జాన్, సిటీ కోఆర్డినేటర్స్ సరిత ,లలిత, సంస్థ సభ్యులు అరుణ జ్యోతి, జ్యోతి, సౌజన్య గంగాభవాని తదితరులు పాల్గొన్నారు...

## గ్రామీణ ప్రాంతరోడ్లకు మహర్దశ



**కంచికచర్ల సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** గ్రామాల మౌలిక వసతుల కల్పనే ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని నందిగామ నియోజకవర్గం శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ శ్రీమతి తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. కంచికచర్ల మండల పరిధిలోని ఏపీపీఆర్ఎస్ఎఫ్ (ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ స్పెషల్ నిధులు) ఏపీపిఆర్ స్పెషల్ ప్రభుత్వ నిధులతో 60 లక్షల రూపాయలతో, పాత బత్తెనపాడు వెళ్ళుప్రధాన రహదారికి అలాగే మున్నలూరు గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారికి 55 లక్ష రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీమతి తంగిరాల సౌమ్య చేతుల మీదుగా శనివారం శంకుస్థాపన గావించారు. అనంతరం మొగులూరు గ్రామంలో డి ఎం ఎఫ్ గ్రాంట్ నుంచిరూ.150.00 దొనబండ నుండి కీసర వెళ్ళు ఆర్ అండ్ బి రోడ్డును ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా నందిగామ శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ శ్రీమతి తంగిరాల సౌమ్య మాట్లాడుతూకు టమి ప్రభుత్వం హామీలు ఇవ్వటమే కాదు ప్రజలకు కనిపించేలా అభివృద్ధి పనులు చేసి చూపటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా మౌలిక వసతుల బలోపేతానికి అన్ని విధాల కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుంది అన్నారు. నందిగామ నియోజకవర్గం కూడా రహదారితో పాటు త్రాగు, సాగునీరు వైద్యం తదితర రంగాల్లో అభివృద్ధి పనులకు వేగవంతం చేస్తున్నామని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ప్రజలకు తెలియజేయడం జరిగింది. ప్రజలకు అవసరాలు అనుగుణంగా రహదారుల అభివృద్ధికి నిరంతర కృషి చేస్తూ నందిగామ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ప్రజలకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెట్ యార్డ్ సంఘ ఉపాధ్యక్షులు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు పి ఆర్ డి ఈ రమేష్, పి ఆర్ ఏ ఈ రవికుమార్ డి ఈ సరస్వతి జేఈ మాధవి లత, సీనియర్ టిడిపి నాయకులు చిలంకూరి మోహనరావు వెలగా తిరుపతిరావు మొగులూరు సొసైటీ అధ్యక్షులు వెలగా రామకృష్ణ యూనిట్ ఇన్చార్జి గద్దె పవన్ కుమార్ గ్రామ పార్టీ అధ్యక్షులు వెలగ నరసయ్య వెలగా వెంకటేష్ బంక కోటి షేక్ మాలిక్ మాజీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాదాసు సురేష్ కామా జయరాజు గ్రామ పార్టీ అధ్యక్షులు గొర్రుముచ్చు జోజి మాజీ సర్పంచ్ కొంగర మురళి మాజీ ఉపసర్పంచ్ రాయల శ్రీనివాసుహనుమంతరావు నాగయ్య కూనపనేని హనుమంతరావు కృష్ణయ్య మన్నేపల్లి హనుమంతరావు బొల్లె పోగు చిన్న యేసు ఆదిపూడి శివగంగారావు తదితరులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

## పీఆర్టీయూ రాష్ట్ర కౌన్సిల్లో పలు తీర్మానాలు

**గాంధీనగర్ -సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** పీఆర్టీయూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం శనివారం విజయవాడ స్వాతంత్ర్య సమరయోధుల భవన్లో రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.ఎం. గిరిప్రసాద్ ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. ప్రభుత్వం రెండు డీఏలు విడుదల చేయడంపై కృతజ్ఞతలు తెలిపిన కౌన్సిల్.. సీపీఎస్ను రద్దు చేసి ఓపీఎస్ను అమలు చేయాలని, పీఆర్సీ చైర్మన్ను నియమించి 30 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేసింది. టెట్ మోడల్ పేపర్లు విడుదల చేసి పరీక్షను ఆఫ్లైన్లో నిర్వహించాలని, ఖాళీగా ఉన్న జీహెచ్ఎం, ఎస్ఏ పదోన్నతులను వెంటనే చేపట్టాలని కోరింది. అలాగే సమగ్రశిక్ష సిబ్బంది వేతనాలు పెంచడం, కేజీబీవీ సిబ్బందికి ఎంటీఎస్ అమలు, 2008, 1998 ఎంటీఎస్ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత, పెండింగ్ మెడికల్ రీయింబర్స్మెంట్ క్లెయిమ్ల పరిష్కారం, జీపీఎఫ్ వడ్డీ జీఓ విడుదల, మెగా డీఎస్సీ




ఉపాధ్యాయుల సీపీఎస్ మొత్తాలను ఖాతాల్లో జమ చేయడం, మహిళా ఉపాధ్యాయుల చైల్ కేర్ లీవ్ పరిమితి తొలగింపు, మున్సిపల్ టీచర్లకు పీఎఫ్ సౌకర్యం కల్పించాలని తీర్మానించింది.


## 135 మందికి ఉచిత కంటి పరీక్షలు



**మైలవరం సెప్టెంబర్ 12 మనం న్యూస్ :** స్థానిక లైన్స్ క్లబ్ ఆఫ్ వారి ఆధ్వర్యంలో విజయవాడ వాసన్ కంటి ఆసుపత్రి వారిచే నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 135 మందికి కంటి పరీక్షలు నిర్వ హించారు. వీరిలో 35 మందికి ఆపరేషన్లు అవసరమని వీరికి వాసన్ కంటి ఆసుపత్రి విజయవాడ లో ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని ప్రోగ్రాం కన్వీనర్ జాస్తి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం పిఎస్టీలు ఏ చంద్రశేఖర్, కోయ శ్రీనివాస రావు, ఏ రాంబాబు, లయన్ సీనియర్ సభ్యులు తాడేపల్లి వెంకటేశ్వరరావు, తోకల సత్యనారాయణ, కలిదిండి శ్రీనివాసరావు, కాజా మనోహర్, వాసన్ ఐ కేర్ వైద్యులు పాల్గొన్నారు.

# నందిగామ ప్రజలకు వైద్య భరోసా

- రూ.1.40 కోట్లతో ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ ప్రారంభం
- ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేస్తూ..
- పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన పరీక్షలు అందుబాటులోకి
- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



**నందిగామ,సెప్టెంబర్ 12(మనం న్యూస్):** నందిగామ పట్టణంలోని డివిఆర్ ఏరియా హాస్పిటల్లో రూ.1.40 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన పబ్లిక్ హెల్త్ ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వైద్య సిబ్బంది, కూటమి నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ల్యాబ్లోని వివిధ విభాగాలను పరిశీలించి, ప్రజలకు అందించే వైద్య పరీక్షలు, సౌకర్యాలపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.

**ఒకే చోట అనేక రకాల వైద్య పరీక్షలు**

నూతన ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ ద్వారా ప్రజలకు అవసరమైన అనేక రకాల రక్త, మూత్ర, బయోకెమికల్ తదితర వైద్య పరీక్షలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించే అవకాశం కలుగుతుంది. ముఖ్యంగా పేద, సామాన్య ప్రజలు ప్రైవేట్ డయాగ్నస్టిక్ కేంద్రాలకు వెళ్లి అధిక మొత్తంలో ఖర్చు చేయాల్సిన అవసరం తగ్గుతుంది.

**ప్రాథమిక ఆరోగ్య పరీక్షల నుంచి వ్యాధుల నిర్ధారణకు**

అవసరమైన వివిధ పరీక్షలను ప్రభుత్వ వైద్య వ్యవస్థలోనే అందుబాటులోకి తీసుకురావడం ద్వారా సమయానికి వ్యాధులను గుర్తించి, త్వరగా చికిత్స ప్రారంభించేందుకు ఈ ల్యాబ్ ఉపయోగపడనుంది.పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయడంతో పాటు ఆధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నందిగామ నియోజకవర్గంలో వైద్య రంగానికి మరింత ప్రాధాన్యత కల్పిస్తూ డివిఆర్ ఏరియా హాస్పిటల్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే ఆసుపత్రి విస్తరణ, అదనపు వైద్య సదుపాయాల కోసం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ఎక్కడా రాజీ లేకుండా ప్రతి పేద కుటుంబానికి మెరుగైన వైద్యం.. ప్రతి గ్రామానికి అందుబాటులో ఆరోగ్య సేవలు అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.

**ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ వైద్యం**

ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ అందుబాటులోకి రావడంతో నందిగామ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా ఎంతో ప్రయోజనం కలగనుంది. ఖరీదైన వైద్య పరీక్షల కోసం ప్రైవేట్ ల్యాబ్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి తగ్గడంతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రిలోనే పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనల మేరకు చికిత్స పొందే అవకాశం మరింత సులభతరం కానుంది.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా.. అభివృద్ధి, ఆరోగ్యం, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, నందిగామ నియోజకవర్గ అభివృద్ధిలో వైద్య రంగాన్ని కీలక భాగంగా తీసుకుని పనిచేస్తున్నామని సౌమ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లో 3257 కేసులు పరిష్కారం లోక్ అదాలత్ చైర్మన్ ఎం శైలజ



**మైలవరం సెప్టెంబర్ 12 మనం న్యూస్ :** దేశ వ్యాప్తంగా జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా స్థానికంగా జరిగిన అదాలత్ లో 3257 కేసులు పరిష్కారం అయ్యాయని మండల లీగల్ సర్వీస్ చైర్మన్, జడ్జి ఎం శైలజ తెలిపారు. కోర్ట్ హాల్లో న్యాయవాదులు ఉద్దేశించి, జడ్జి శైలజ రాజీపడతానికి అవకాశం ఉన్న సివిల్, క్రిమినల్, ఎక్సైజ్, మనోవర్తి కేసులు రాజీ చేసుకుని కక్షిదారులు సమయము డబ్బు ఆదా చేసుకోవచ్చు అని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయ వాదులు వి టి కిషోర్, ఏ జి పి ఏ డి ప్రసాద్, జి శ్రీనివాసరావు ఎం రవి కుమార్ శివ, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# 16న అఖిలపక్ష సమావేశం

- ఎంపీడీవో ప్రసాదరావు



**నందిగామ,సెప్టెంబర్ 12(మనం న్యూస్)** :నందిగావ ుమండల ప్రజా పరిషత్ కార్యాలయము నందిగావు మండలం ఎంపీటీసీ/ జడ్పీటీసీ - 2026 ఎన్నికలలో భాగంగా సెప్టెంబర్ 16వ తేదిన నందిగావు మండల పరిషత్ కార్యాలయములో అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించుచున్నాము. కావున సదరు సమావేశములో నందిగావు మండలం ుంలోని 23 గ్రావూల్లో ఏర్పాటు చేసిన 47 పోలింగ్ కేంద్రాల వివరాలను సదరు ప్రజా ప్రతినిధులకు తెలియపరచబడును. కావున సదరు పోలింగ్ కేంద్రాలపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న యెడల సదరు విషయమును సదరు అఖిలపక్ష సమావేశము నందు తెలియపరచినచొ మీరు వెల్లడించిన అభ్యంతరములను జిల్లా ఎన్నికల అధికారి వారి దృష్టికి తీసుకొనివెళ్ళి సదరు అభ్యంతర ములను పరిక్షరించబడును అని వి.యస్. ఇహెచ్.వి.యం.ప్రసాదరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలియ చేసారు.

# ఆపదలో అండగా.. ప్రజలకు భరోసాగా కూటమి ప్రభుత్వం

- సీఎం సహాయనిధి ద్వారా 106 మంది లబ్ధిదారులకు రూ.64.19 లక్షల ఆర్థిక సాయం
- నేరుగా చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,సెప్టెంబర్ 12(మనం న్యూస్):** సీఎం సహాయనిధి అంటే కేవలం ఆర్థిక సహాయం కాదని.. ఆపదలో ఉన్న కుటుంబానికి కూటమి ప్రభుత్వం అందించే భరోసా అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం, వారి కన్నీళ్లు తుడవడం, సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నందిగామ పట్టణం పాత బస్టాండ్ సెంటర్లోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ నందు శుక్రవారం కూటమి నేతలతో కలిసి సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.64,19,305 విలువైన చెక్కులను 106 మంది లబ్ధిదారులకు తంగిరాల సౌమ్య నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబాల యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధితో పాటు సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని సౌమ్య తెలిపారు. అనారోగ్యం, వైద్య ఖర్చులు వంటి అనుకోని పరిస్థితుల్లో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందన్నారు. ప్రజల కష్టాలను తెలుసుకుని.. వారి సమస్యలకు పరిష్కారం చూపిస్తూ.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తాం అని తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. నందిగామ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా తన వంతు సహకారం అందిస్తూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో సంక్షేమం పేరుతో జరిగిన రాజకీయాలకు భిన్నంగా.. కూటమి ప్రభుత్వం అర్హతే ప్రామాణికంగా, పారదర్శకంగా సంక్షేమ ఫలాలను అందిస్తోందని కూటమి నేతలు పేర్కొన్నారు. సీఎం సహాయనిధి ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోనేరు పుష్కరిణి ఆక్రమణల తొలగించాలని రిలే నిరాహార ఆరో రోజు దీక్షలో స్వచ్ఛంద సంస్థలు, ధార్మిక సంఘాల మహిళల మద్దతు



**నందిగామ,సెప్టెంబర్ 12(మనం న్యూస్):** నందిగామ రామలింగేశ్వర స్వామి ఆలయ భూముల పరిరక్షణ, స్వామి వారి కోనేరు పుష్కరిణి అక్రమణాల తొలగింపు పై వ్యవహరిస్తున్న అధికారుల నిర్లక్ష్య వైఖరిని ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యురాలు, ప్రముఖ న్యాయవాది శ్రీదేవి జంపాని, పలు మహిళా సంఘాల సభ్యులు తీవ్రంగా ఖండించారు. నందిగామ పట్టణం శుక శ్యామలాంబ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ సమీపంలో స్వామి వారి కోనేరు పుష్కరిణి ఆక్రమణల తొలగించాలని హిందూ సంఘాల పిలుపుపై చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆరవ రోజుకు చేరుకున్నాయి, శనివారం ఆలయం వద్ద రిలే నిరాహార దీక్షలో ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిలర్ సభ్యురాలు ప్రముఖ న్యాయవాది జంపాని శ్రీదేవి, రామిరెడ్డి కోటి సూర్యం, గాడి పర్తి సత్యనారాయణ లకు హిందూ సంఘాల సభ్యులు బండార్ కేదార్నాథ్ శర్మ, ఈ వూరి సురేష్, తోర్లికొండ సీతారామయ్య, మెల్లం పూడి గోపాలకృష్ణ నెలకొదిటి మస్తాన్ రావులు దీక్షాదారులకు దండ వేసి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. రిలే నిరాహార దీక్షలకు నందిగామ మండలం హనుమంతుపాలెం దాసాంజనేయ స్వామి మహిళా భజన సంఘ సభ్యులు, ధార్మిక సంఘాల సభ్యులు మద్దతు తెలిపారు. ఈ దీక్ష కార్యక్రమంలో హిందూ సంఘాల సభ్యులు నకరికంటి నరేష్, తులసీ కృష్ణ, వందేమాతరం అశోక్, నూతక్కి విజయ్, కాశీ విశ్వేశ్వరావు, పలు స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# సంక్షేమంపై మాట్లాడే హక్కు వైసిపికి లేదు

- 6లక్షల పెన్షన్లు తొలగించామన్నది పచ్చి అబద్ధం
- దేశంలోనే అత్యధికంగా ఏట రూ 33 వేల కోట్లు పెన్షన్లుకు డబ్బులు ఇస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం.
- పాత నిబంధన ప్రకారమే పారదర్శకంగా దరఖాస్తుల పరిశీలన జరుగుతుంది.
- నందిగామ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వీరంకి వీరాస్వామి.

**నందిగామ,సెప్టెంబర్ 12(మనం న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం కంచల గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పత్రికా విలేకరుల సోదరులతోతెలుగుదేశం పార్టీ నాయకులు వీరంకి వీరాస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆరు లక్షల పెన్షన్లు తొలగించిందన్న వైయస్సార్ పార్టీ అండ్ కో కంపెనీ ఆరోపణలు పూర్తిగా అవాస్తవం అని ఖండించారు. ప్రభుత్వం వచ్చిన 26 నెలల్లో ఫిర్యాదులపై విచారణ జరిపి రద్దు చేసింది కేవలం 15 వందల పెన్షన్లు మాత్రమేనన్నారు. ప్రస్తుతం 62.10 లక్షల మంది పెన్షన్లు అందుతున్నాయని వీరాస్వామి పేర్కొన్నారు. పెన్షన్లు తగ్గటానికి కారణం సుమారు 4.5 లక్షల మంది లబ్ధిదారులు మరణించడమే కారణమని వీరాస్వామి తెలిపారు.అదే సమయంలో 2.6 లక్షల కొత్త స్పోస్ పెన్షన్ మంజూరు చేశారని వీరాస్వామి గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త దరఖాస్తులు స్వీకరిస్తున్నారని ఏడు రోజులు గడువు ఇచ్చారని ఇప్పటికే మూడు లక్షల మంది దరఖాస్తులు నమోదు చేసుకున్నారని,కొత్త నిబంధనలు తెచ్చామంటూ వైసీపీ చేస్తున్న ప్రచారం నిజం లేదని పాత నిబంధన ప్రకారమే పారదర్శకంగా దరఖాస్తులు పరిశీలనలో జరుగుతుందని వీరాస్వామి స్పష్టం చేశారు.ఇప్పటికైనా వైసీపీ అండ్ కో కంపెనీ అబద్ధాలు మానుకోవాలని వీరాస్వామి హితవుపలికారు.



## Name Changes

IN THE SUPERIOR COURT OF FORSYTH COUNTY STATE OF GEORGIA

In re the Name Change of Venkata Siva Trinaga Chandrika Konakalla, Petitioner

Civil Action file No 25CV-1678-3

**NOTICE OF PETITION TO CHANGE NAME**

An action was filed in the Superior Court of Forsyth County on Sept. 19, 2025, to change the Petitioner's name as follows:

Petitioner's name: Venkata Siva Trinaaa Chandrika Konakalla

Desired new name: Chandrika Kambhampati

Any interested party has the right to appear in this case and file objection before the final judgment is ordered in this case.

Dated: 9/18/2025

Venkata Siva Trinaga Chandrika Konakalla

Petitioner, Prose

Name: Venkata Siva Trinaga Chandrika Konakalla

Address: 4870 Sabino Bend Cumming GA 30040

Phone: (706) 588-9368

E m a i l : konakalla.chandrika99@gmail.com

**152221 10/1, 8, 15, 22**

# NAME CHANGE

**VENKATA SIVA TRINAGA CHANDRIKA KONAKALLA, have changed my name to CHANDRIKA KAMBHAMPATI and shall hereafter be known as CHANDRIKA KAMBHAMPATI for all purposes.**

**OLD NAME: VENKATA SIVA TRINAGA CHANDRIKA KONAKALLA**

**NEW NAME: CHANDRIKA KAMBHAMPATI**

# సీపీఎస్ రద్దుపై హామీ అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

- **ఉద్యోగుల ఆర్థిక బకాయిలపై రోడ్మ్యాప్ ప్రకటించాలి**
- **ఎస్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు మల్లు రఘునాథ రెడ్డి**




నందిగామ, సెప్టెంబర్ 12(మనం న్యూస్): ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఎన్నికల మేనిఫెస్టోలో 'సీపీఎస్ స్థానంలో మెరుగైన పెన్షన్ విధానం అమలు చేస్తామన్న' హామీపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబించడం సరికాదని ఎస్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు మల్లు రఘునాథరెడ్డి తెలిపారు. ఎస్.టి.యు ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు వేముల భిక్షమయ్యా అధ్యక్షతన నందిగామ ఎస్.టి.యు భవన్లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు మల్లు రఘునాథ రెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ రద్దు అంశంపై ఇప్పటివరకు ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో సమగ్రంగా చర్చించకపోవడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి, సీపీఎస్ రద్దు హామీ అమలుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం 2019 ఏప్రిల్ నుంచి సీపీఎస్ ఉద్యోగుల కోసం చెల్లిస్తున్న మ్యాచింగ్ గ్రాంట్ 14 శాతాన్ని రాష్ట్రంలోని సీపీఎస్ ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని కోరారు. అలాగే సిపిఎస్ ఉద్యోగులకు వర్తింప చేస్తున్న ఫ్యామిలీ పెన్షన్ జీవో 121ని సవరించి ఉద్యోగి కాంట్రిబ్యూషన్ ని వారి వారలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన వివిధ ఆర్థిక బకాయిల వివరాలను ప్రతి ఉద్యోగి పేస్లిప్లో స్పష్టంగా తెలియజేసి, వాటిని ఎప్పటిలోగా, ఏ విధంగా చెల్లించనున్నారో ప్రభుత్వం స్పష్టమైన రోడ్మ్యాప్ ప్రకటించాలని మల్లు రఘునాథ రెడ్డి డిమాండ్ చేశారు.

### బోధనేతర కార్యక్రమాల భారాన్ని తగ్గించాలి

ఉపాధ్యాయులపై పెరుగుతున్న బోధనేతర కార్యక్రమాల భారంతో పాఠశాలల్లో నాణ్యమైన బోధనకు తీవ్ర ఆటంకం కలుగుతోందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరుణ కిషోర్, బసవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుగ్రహ ప్రసాద్ తెలిపారు. ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమేనని, అందుకు అవసరమైన బోధనా సమయాన్ని ఇతర కార్యక్రమాలు హరించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులపై మోపుతున్న అనవసరమైన బోధనేతర బాధ్యతలను తక్షణమే తగ్గించి, పాఠశాలల్లో బోధనకు అనుకూలమైన వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు, ఆర్థిక బకాయిల చెల్లింపు, ఏకీకృత సర్వీసుల సమస్య పరిష్కారం, కేజీబీవీ ఉపాధ్యాయులకు, 98, 2008 డీఎస్సీ ఎంటీఎస్ ఉపాధ్యాయులకు 62 సంవత్సరాల పదవీ విరమణ వయస్సు, బోధనేతర కార్యక్రమాల భారం తగ్గింపు వంటి అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని సమావేశం తీర్మానం చేసింది. చివరగా మెగా డీఎస్సీ 2025 నూతన ఉపాధ్యాయులను అభినందిస్తూ సత్కరించడమైనది ఈసమావేశంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎం.శ్రీహరి,రాష్ట్ర కౌన్సిలర్ వీసం శ్రీధర్,మంద రమేష్, కొటారు వెంకటేశ్వర్లు,ఎన్టీఆర్ జిల్లాలోని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, పాల్గొన్నారు.

# పెసరమెల్లి బాయమ్మకు నివాళులు అర్పించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు




నందిగామ,సెప్టెంబర్ 12(మనం న్యూస్): నందిగామ మండలం రాఘవాపురం గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెసరమల్లి సురేష్ మాతృమూర్తి బాయమ్మ భౌతికకాయానికి మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు పార్టీ నాయకులతో కలిసి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

# పాత బైపాస్ రోడ్లో హల్చల్ చేసిన భారీ కొండ చిలువ

- **భయకంపితులైన ఆ ప్రాంతవాసులు**

నందిగామ,సెప్టెంబర్ 12(మనం న్యూస్): నందిగామ పట్టణం పాత బైపాస్ రోడ్ లో కృష్ణుడి బొమ్మ సమీపంలో శుక్రవారం రాత్రి భారీ కొండచిలువ కనిపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమీపంలో మేకలు, మేక పిల్లలు ఉండటంతో వాటిని వేటాడేందుకు కొండచిలువ వచ్చినట్లు స్థానికులు తెలిపారు.సుమారు 17 అడుగుల భారీ కొండచిలువ రోడ్డుపై కనబడటంతో ఆ ప్రాంతవాసులు భయాందోళన గురయ్యారు.



పాత బైపాస్ ప్రాంతవాసులు ఎంతో చాకచాఖ్యంగా దానిని హతమార్చారు.

# ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలను చేపట్టండి



- **ఆర్యవైశ్య సంఘ నేతలకు ఎమ్మెల్యే రాజగోపాల్ సూచన**
- **ఎమ్మెల్యే రాజగోపాల్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్యవైశ్య సంఘ నూతన కమిటీ నేతలు**

జగ్గయ్యపేట సెప్టెంబర్ 12 మనం న్యూస్: నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్యవైశ్య సంఘం నేతలు సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ సూచించారు. ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆదేశాలు మేరకు జిల్లా ట్రెజరర్ కొత్తమాసు రామారావు అధ్వర్యంలోజగ్గయ్యపేట మండల ఆర్యవైశ్య సంఘానికి ప్రెసిడెంట్ గా పేరూరి వెంకట లక్ష్మీనరసింహారావుని (బియ్యం కిరాణా వర్తకసంఘం జగ్గయ్యపేట అధ్యక్షులు) సెక్రటరీగా కర్లపాటి వెంకటేశ్వరరావు (కొండా)ను ట్రెజరర్ గా నోముల శ్రీనివాసరావుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనకమిటీ సభ్యులు శనివారం జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ని వారినివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా నూతన కమిటీకి ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ అభినందనలు తెలిపారు. నూతన సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్యవైశ్య సంఘం నేతలు మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం బదరీనారాయణ, యువ నేత లు శ్రీరాం చినబాబు , శ్రీరాం సాయి లను కలిశా రు . ఈ సందర్భంగా నేతలునూతన కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త మాసు రామారావు , ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు నూకల బాలక్రిష్ణ, ఐవియఫ్ జిల్లా ట్రెజరర్ పెనుగొండ రామక్రిష్ణ ,జిల్లా యూత్ ట్రెజరర్ చౌట రమేష్, జిల్లా జాయింట్ సెక్రటరీ కంభంపాటి రవి కుమార్, వాసవి క్లబ్ వందనం మాజీ అధ్యక్షుడు రాయపూడి శ్రీకాంత్ ,వాసవి క్లబ్ ఆనందవనం మాజీ అధ్యక్షుడు చిత్తూరు శేఖర్ ,ప్రముఖ లాయర్ రాయపూడి శ్రీనివాసరావు, చక్కా ప్రసాద్ ,కంభంపాటి మోహన్ , దారా రవికిషోర్ అత్తులూరి విశ్వనాథ్ తదితరులు పాల్గొని నూతన్ కమిటీ ని అభినందించారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం పునర్ అంకితం అవుదాం



జగ్గయ్యపేట: సెప్టెంబర్ 12 మనం న్యూస్: కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పునర్ అంకితం అవుదామని సిపిఎం పార్టీ జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి ఎస్ నాగమణి అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో సీతారాం ఏచూరి 2వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఏచూరి చిత్రపటానికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది కాసరగడ్డ నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ వర్గ పోరాటాలని, ప్రజాపోరాటాలని ఉధృతం చేయాలని అన్నారు. భారతదేశంలో మార్క్సిస్ట్ మేధావిగా, బిజెపి మతోన్మాద, ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడిన నాయకుడు ఏచూరి అన్నారు. కష్ట జీవుల సమస్యలపై రాజ్యసభలో అనేక ప్రసంగాలు చేశారని అన్నారు. బిజెపి మతాలను రాజకీయాలకు వాడుకుంటున్నదని, లౌకిక తత్వాన్ని రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం కోసం అన్ని పార్టీలు ఏకం కావాలని కోరారు. ఇండియా వేదిక ఏర్పాటు చేయడంలో ప్రముఖ పాత్ర పోషించారు. మోడీ ఆర్థిక విధానాలు, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా అన్ని ప్రతిపక్ష పార్టీలను ఏకం చేయటంలో కీలకమైన పాత్ర పోషించారు. భారతదేశంలో మార్క్సిస్టు పార్టీ నలువైపుల విస్తరింపజేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మన కర్తవ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కోట కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, వివి రాంప్రసాద్, జె వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం మూగనిద్ర వీడి ఎర్రకాలువను వెంటనే ప్రక్షాళన చేయాలి

**▶▶ గడపగడపకు ప్రజా పోరుబాట కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**



జగ్గయ్యపేట సెప్టెంబర్ 12 మనం న్యూస్: కూటమి ప్రభుత్వం మూగ నిద్ర వీ డి ఎర్రకాలువ ను వెంటనే ప్రక్షాళన చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలో గడప గడపకు ప్రజా పోరుబాట కార్యక్రమం ఏడవ రోజు కొనసాగింది. పట్టణంలోని 29, 30వ వార్డుల్లో వివాన్ స్కూల్ సమీపంలోని ఎర్రకాలువ కట్ట నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొని స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రకాలువ దుస్థితిని పరిశీలించిన తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎర్రకాలువ పూర్తిగా అధ్వానంగా మారిందని, పెద్ద పెద్ద వృక్షాలు పెరిగి కాలువ మొత్తం అడవిని తలపించేలా తయారైందని అన్నారు. ఎక్కడికక్కడ చెత్తాచెదారం పేరుకుపోవడంతో మురుగునీటి ప్రవాహం నిలిచిపోయి పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్వాసన వస్తోందని తెలిపారు. దాదాపు కిలోమీటరుకు పైగా ఉన్న ఎర్రకాలువ భయంకరమైన అడవి ప్రాంతంగా మారిపోయిందని, కాలువలో నీరు సక్రమంగా ప్రవహించకపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దుర్వాసన, దోమల బెడదతో పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్య సమస్యలు, విషజ్వరాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రకాలువ ప్రక్షాళన పేరుతో లక్షల్లో ఎస్టిమేట్లు.. డబ్బులు ఎటు పోతున్నాయి అనే ప్రశ్నించారు.మున్సిపాలిటీలో జరిగే ప్రతి సమావేశంలో ఎర్రకాలువ ప్రక్షాళనకు సంబంధించి లక్షల రూపాయల అంచనాలు (ఎస్టిమేట్లు) వేస్తున్నారు. మరి ఆ నిధులు ఎక్కడికి వెళ్తున్నాయి? ఏం అవుతున్నాయి? అని తన్నీరు నాగేశ్వరరావు ప్రశ్నించారు. ప్రజల కళ్లముందే ఎర్రకాలువ ఇంత దారుణంగా తయారవుతుంటే పాలకులు, అధికారులు ఏం చేస్తున్నారని నిలదీశారు. ఎస్టిమేట్లు వేయడం కాదు.. పనులు చేసి ప్రజలకు ఫలితం చూపించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా మూగనిద్ర వీడి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా ఎర్రకాలువపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి, పెద్ద పెద్ద వృక్షాలను తొలగించి, ఎర్రకాలువను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి నీరు సక్రమంగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎర్రకాలువ పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన అండగా నిలుస్తుందని, అవసరమైతే ప్రజల తరపున మరింత బలంగా పోరాటం చేస్తామని తన్నీరు నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, వార్డు అధ్యక్షులు దార్ల ప్రసన్న, వార్డు నాయకులు నాగవరపు రామ్మూర్తి, నిమ్మ తోట రమేష్, తీగల బాలకృష్ణ, అనుములు శివ, నాగవరపు రాంప్రసాద్, వరకోటి ఏసుబాబు, కృష్ణం శెట్టి శీను, జనార్ధన్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కలసికట్టుగా కృషి చేయాలి



**▶▶ అనంతపురం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సమన్వయ కమిటీ సభ్యులతో భేటీ లో సామినేని ఉదయభాను**

జగ్గయ్యపేట సెప్టెంబర్ 12 మనం న్యూస్: జనసేన పార్టీ అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. అనంతపురం జిల్లా జనసేన పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సమన్వయ కమిటీ ఇంచార్జిగా ఎన్నికైన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను శనివారం అనంతపురం జిల్లా జనసేన స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థులు గెలుపుకు ఖచ్చితంగా అందరు కలిసి కృషి చేయాలని సూచించారు. మొదటి నుంచి పార్టీ బలోపేతానికి నిస్వార్ధంగా క్షేత్రస్థాయిలో పనిచేసిన వారికి అవకాశం ఉంటుందని తెలిపారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ నుంచి పోటీ చేసిన అభ్యర్థులకు మొదట ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు.

### అభివృద్ధి అంటే అమరావతి, పోలవరమే కాదు

# కీలకమైన సమస్యలు పరిష్కరించడం కూడా





**▶▶ ఈనాం భూ బాధితుల రిలేనిరాహార దీక్ష శిబిరంలో సీనియర్ న్యాయవాది కాసరగడ్డ నాగేశ్వరరావు చురకలు**

జగ్గయ్యపేట సెప్టెంబర్ 12 మనం న్యూస్: అభివృద్ధి అంటే అమరావతి, పోలవరం ,ల నిర్మాణమే కాదని లక్షలాది మంది పడుతున్న భూ సమస్యలను పరిష్కరించడం కూడా అని ప్రభుత్వం చేయవలసిన అత్యవసర కార్యమని అని తెలుసుకోవాలని సీనియర్ న్యాయవాది కాసర్గడ్డ నాగేశ్వరరావు చురకలంటించారు. శనివారం జగ్గయ్యపేటలో ఎన్టీఆర్ సర్కిల్ లో ఇనాం బాధిత సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 6 రోజు రిలే నిరాహార దీక్ష శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాసరగడ్డ మాట్లాడుతూ 2013లో చట్టం తెచ్చేంత వరకు దేవాదాయ శాఖ 43 రిజిస్టర్ లో లేని ఇనాం భూములను చేర్చి లక్షలాదిమంది భూ యజమాను లను బాధితులను చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 1956లో ఇనాం వివాదాలను పరిష్కరించిన ట్రిబ్యునల్ దేవాదాయశాఖ ఇనాం, సర్వీస్ ఇనామ్, విలేజ్ ఇనాంలకు స్పష్టమైన మార్గదర్శకాలు వచ్చిందని, తర్వాతనే సర్వీస్ ఇనాంధారులందరినీ రైతు వారి పట్టాలిచ్చి హక్కుదారులుగా చేసిందని వివరించారు. 1956 నుంచి 2013 వరకు సర్వీస్ ఇనాంలు దేవాదాయ శాఖ పరిధిలో లేవని తర్వాత చేర్చుకోవడం వల్ల సమస్య ఉత్పన్నమైందని చెప్పారు. 2013 చట్టాన్ని సవరించడం ద్వారా దేవాదాయ శాఖ చేసిన అన్యాయాన్ని సవరించవచ్చని, బాధితులకు న్యాయం చేయవచ్చని సూచించారు. రిలే నిరాహార దీక్షలను ప్రారంభించిన పట్టణ సిపిఐ కార్యదర్శి, సీనియర్ న్యాయవాది జె శ్రీనివాసరావు మాట్లాడుతూ విజ్ఞప్తులు చేయటం వల్ల ప్రభుత్వాలను కదిలించలేమని, ఉద్యమించి మెడలు వంచాలని కోరారు. సిపిఎం పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి మాట్లాడుతూ సర్వీస్ ఇనాం భూములను పెట్టుబడిదారులకు అప్పగించే కుట్ర లో భాగంగానే సర్వీస్ ఇనాం భూములను నిషేధం విధించారనే అపప్రదను తొలగించుకోవాలని కోరారు. సర్వీస్ ఇనాం భూములను గతంలో మాదిరిగా హక్కుదారులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. సిపిఐ ప్రాంత కార్యదర్శి అంబోజి శివాజీ మాట్లాడుతూ అమరావతిలో సర్వీస్ ఇనాం భూ యజమానులకు ఇచ్చిన మినహాయింపులను ప్రభుత్వం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో ఉన్న ఇనాందారులను ఇవ్వకుండా ఎందుకు ఇబ్బందులు పెడుతుందని ప్రశ్నించారు. సర్వీస్ ఇనాం భూ బాధితులు చేపట్టే ఆందోళనకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని వారు ప్రకటించారు. ఆరో రోజు దీక్షలో పొట్టబత్తిన పాండు రంగారావు, కాకరపర్తి జనార్దనరావు, అబ్బో రజాక్ ఘట్టమనేని నవీన్, శివరామకృష్ణయ్య లు పాల్గొన్నారు. ఇనాం భూబాధితుల సంఘం తరపున రంగాపురం నరసింహారావు, యలవర్తి అచ్యుత రామయ్య, చింతపల్లి ప్రసాదు, కాకరపర్తి వెంకట రమేష్, కోలపల్లి బుల్లి బాబు, నూకల బాలకృష్ణ, కుక్కడపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### మెగా జాబ్ మేళా ఏర్పాట్లపై

# జయప్రద ఫౌండేషన్ చైర్మన్ టీ డీ జనార్దన్ సమీక్ష



జగ్గయ్యపేట సెప్టెంబర్ 12 మనం న్యూస్: ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని శుభమస్తు కళ్యాణ₹ మండపంలో ఆదివారం జయప్రదఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించ నున్న మెగా జాబ్ మేళా ఏర్పాట్లపై ముఖ్య నాయకులు, నిర్వాహకులతో జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ తొండేపు దశరథ జనార్ధనసమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోతొండపు దశరథ జనార్దన్ పాల్గొని మెగా జాబ్ మేళా నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై నాయకులతో చర్చించారు.అనంతరం శుభమస్తు కళ్యాణ మండపంలో జరుగుతున్న ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, ఉద్యోగాల కోసం వచ్చే నిరుద్యోగ యువతీ యువకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని నిర్వాహకులకు సూచించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా జయప్రదఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతసద్వినియోగం చేసుకోవాలని టీ.డి జనార్దన్ పిలుపునిచ్చారు.ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్న యువతకు ఒకే వేదికపై పలు సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ మెగా జాబ్ మేళా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. యువతకు ఉద్యోగం కుటుంబానికి భరోసా,సమాజ అభివృద్ధి అనే లక్ష్యంతోజయప్రద ఫౌండేషన్ తనసేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని టీ.డి. జనార్ధన్ ఈ సందర్భంగా తెలిపారు.



# బీసీల ఆత్మగౌరవం పెంచేలా
# చంద్రబాబు పాలన



- ఆత్మగౌరవం పెంచేలా రక్షణ చట్టానికి మెరుగులు
- స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతాం
- గొడ్డలి పార్టీ హయాంలో బీసీ రిజర్వేషన్ల కుదింపు
- రెండేళ్ల కూటమి పాలనలో 90 శాతం హామీల అమలు
- చంద్రబాబు పాలనతో ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నాం
- జగన్‌లో స్థానిక ఎన్నికల ఓటమి భయం
- మంత్రి సవిత
- విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో బీసీ రక్షణ చట్టంపై అవగాహ సదస్సు
- పాల్గొన్న బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు



**(విజయవాడ-మనం బ్యూరో):** బీసీల ఆత్మగౌరవం పెంచేలా సీఎం చంద్రబాబునాయుడు పాలిస్తున్నారని, ప్రజల్లోని కూటమి నాయకులు, కార్యకర్తలు గర్వంతో తలెత్తుకుని వెళుతున్నారని, రాబోయే స్థానిక ఎన్నికల్లో తమదే విజయమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ధీమా వ్యక్తంచేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించి తీరుతామని స్పష్టంచేశారు. జగన్ లో మరో ఓటమి భయం కనిపిస్తోందన్నారు. కోర్టుల్లో నిలబడేలా బీసీ రక్షణ చట్టాన్ని రూపొందిస్తున్నామన్నారు. విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో వివిధ బీసీ కార్పొరేషన్ చైర్మన్లతో శనివారం బీసీ రక్షణ చట్టంపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీలంటేనే టీడీపీ అని స్పష్టంచేశారు. బీసీల ఆత్మగౌరవం పెంచేలా సీఎం చంద్రబాబునాయుడు పాలిస్తున్నారన్నారు. గత ఎన్నికల ముందు మంత్రి నారా లోకేష్ నిర్వహించిన పాదయాత్రలో బీసీ రక్షణ చట్టం అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, బీసీ రక్షణ చట్టం అమలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోర్టుల్లో బలంగా నిలబడేలా ఈ చట్టానికి తుదిమెరుగులు దిద్దుతున్నామన్నారు. దీనిలో భాగంగా మంత్రివర్గ ఉప సంఘంతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సమావేశాలు నిర్వహించామన్నారు. బీసీలను కులం, వృత్తుల పేరుతో దూషించినా, సంఘ బహిష్కరణలు చేసినా చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామన్నారు. జిల్లాల్లో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేస్తామని, రెండు నెలల్లో కేసుల దర్యాప్తు పూర్తి చేసేలా నిబంధనలు రూపొందించామని తెలిపారు. బీసీ రక్షణ చట్టాన్ని కోర్టుల్లో నిలబడేలా రూపొందిస్తున్నామన్నారు. ఇప్పుడు 156 బీసీ కులాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కార్పొరేషన్ల చైర్మన్ల నుంచి అభిప్రాయాలు తీసుకున్నామని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏపీలోనే బీసీ రక్షణ చట్టం అమలుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత తెలిపారు.

## బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసి తీరుతాం...

స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని మంత్రి సవిత స్పష్టం చేశారు. 19987 అన్న ఎన్టీఆర్ తొలిసారిగా బీసీలకు రిజర్వేషన్లకు అమలు చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు 34 శాతానికి రిజర్వేషన్లు పెంచారన్నారు. 2019 తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ ...బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి కుదించారన్నారు. గొడ్డలి పార్టీ చర్యతో బీసీలకు రాజకీయంగా తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. మరోసారి 34 శాతం రిజర్వేషన్ల కల్పనకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి సవిత తెలిపారు.

## ధైర్యంగా ప్రజల్లోకి వెళుతున్నాం...

కూటమి ప్రభుత్వం ఏర్పడిన 26 నెలల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 90 శాతం అమలు చేశామని మంత్రి సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాల్లో అత్యధికంగా బీసీలే లబ్ధిపొందుతున్నారన్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలు, మరో వైపు అభివృద్ధి కార్యక్రమాలను సీఎం చంద్రబాబు నాయుడు చేపడుతున్నారన్నారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా రహదారుల నిర్మాణం చేపట్టామన్నారు. అన్ని ప్రాంతాల్లో పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ప్రజల్లోకి ధైర్యంగా కూటమి నాయకులు, కార్యకర్తలు వెళ్లేలా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని కొనియాడారు. త్వరలో ఆదరణ 3.0ను అమలు చేస్తామని మంత్రి సవిత తెలిపారు.

## జగన్‌కు ఓటమి భయం...

సీఎం చంద్రబాబునాయుడు పాలనపై ప్రజల్లో సానుకూలత వ్యక్తమవుతోందని మంత్రి సవిత తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానిదే విజయమని ధీమా వ్యక్తంచేశారు. జగన్ లో మరో ఓటమి భయం కనిపిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీసీ కార్పొరేషన్ల చైర్మన్లకు మంత్రి సవిత దిశానిర్దేశం చేశారు. బీసీ రక్షణ చట్టంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలుకు కృషి చేస్తున్న సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, మంత్రి నారా లోకేష్ కు, మంత్రి సవితకు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి సవితకు ఘనంగా సత్కరించారు. అంతకు ముందు మంత్రి సవిత... అన్న ఎన్టీఆర్, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, పలు బీసీ సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్లు వీరంకి వెంకట్ గురుమూర్తి, నందం అబద్ధయ్య, పేరేపి ఈశ్వరరావు, నర్సింహాయాదవ్, మల్లెల ఈశ్వర్, దేవేంద్రప్ప, చిలకలపూడి పాపారావు, కొల్లు పెద్ది రాజు, సీఆర్ రాజన్, రుద్రకోటి సదాశివ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# 17న కలెక్టరేట్‌లో ఇండస్ట్రియల్ బిజినెస్ మీట్



- వ్యాపార సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక
- కలెక్టర్ డీకే బాలాజి

మచిలీపట్నం, సెప్టెంబరు 12(మనం న్యూస్): కృష్ణా జిల్లాలో పారిశ్రామిక, వ్యాపార రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు ఈ నెల 17వ తేదీన జిల్లా కలెక్టరేట్లో ఇండస్ట్రియల్ బిజినెస్ మీట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. ఇటీవల కృష్ణా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ప్రెన్యూర్' వర్క్షాప్కు లభించిన అనూహ్య స్పందనకు కొనసాగింపుగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్లోని తన కార్యాలయం నుంచి పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి వీడియో సందేశం ద్వారా కలెక్టర్ మాట్లాడారు. కొత్తగా వ్యాపారం ప్రారంభించాలని భావిస్తున్న ఔత్సాహికులు, ఇప్పటికే వ్యాపారాలు నిర్వహిస్తూ వివిధ సమస్యలను ఎదుర్కొంటున్న పారిశ్రామికవేత్తలు ఈ సమావేశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.కొత్త వ్యాపారం ప్రారంభించేందుకు ప్రభుత్వ సహాయం, అనుమతులు, ఇతర శాఖల నుంచి అవసరమైన సహకారం కావాల్సిన వారు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. అలాగే ఇప్పటికే వ్యాపారం నిర్వహిస్తున్న వారికి ఎదురవుతున్న సమస్యలను కూడా సమావేశంలో వివరించవచ్చన్నారు. జిల్లా యంత్రాంగానికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు తన ఆధ్వర్యంలో అందుబాటులో ఉంటారని, సమస్యలను చట్టపరమైన పరిధిలో వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.కృష్ణా జిల్లాలో వ్యాపారం చేయాలని ఆసక్తి ఉన్న ఇతర ప్రాంతాల వారు కూడా ఇండస్ట్రియల్ బిజినెస్ మీట్కు హాజరు కావచ్చని, వారందరికీ స్వాగతం పలుకుతున్నామని కలెక్టర్ తెలిపారు. వ్యాపార అవకాశాలు, ప్రభుత్వ సహకారం, సమస్యల పరిష్కారానికి సంబంధించి ప్రత్యక్షంగా అధికారులతో చర్చించేందుకు ఈ సమావేశం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సెప్టెంబరు 17న జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగే ఈ సమావేశానికి ఆసక్తి ఉన్న పారిశ్రామికవేత్తలు, వ్యాపార ఔత్సాహికులు హాజరై తమ సమస్యలు, అవసరాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ కోరారు. సమావేశానికి సంబంధించిన మరింత సమాచారం కోసం 9989092288 నంబర్ను సంప్రదించాలని సూచించారు.

# విజయవాడలో డ్రెయిన్లలో... సిల్ట్ తొలగింపు ముమ్మరం



- రూ.600 కోట్లతో స్టాం వాటర్ డ్రైనేజీ పనులు
- మంత్రి నారాయణ

విజయవాడ,సెప్టెంబర్,12,(మనం న్యూస్): విజయవాడ నగరంలో 600 కోట్ల రూపాయలతో స్ట్రాం వాటర్ డ్రెయినేజీ వ్యవస్థను మరింత మెరుగుపరిచి, వర్షపు నీరు నిలిచిపోకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ మంత్రి నారాయణ తెలిపారు. శనివారం సాయంత్రం నిర్మలా కాన్వెంట్ సిగ్నల్స్ సర్వీస్ రోడ్ వద్ద జరుగుతున్న ఔట్ఫాల్ డ్రైన్ డీసిల్టింగ్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ విజయవాడ నగరంలో డ్రెయినేజీ వ్యవస్థను శాశ్వతంగా మెరుగుపరిచే లక్ష్యంతో రూ.600 కోట్ల అంచనా వ్యయంతో స్ట్రాం వాటర్ డ్రైనేజీ పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ పనులు పూర్తయితే నగరంలో డ్రెయినేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు, వర్షపు నీటి పారుదల వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం నగరంలోని పలు డ్రెయిన్లలో పెద్ద ఎత్తున సిల్ట్ పేరుకుపోవడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి, నీరు నిలిచిపోతున్న పరిస్థితి ఉందన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఈ ఉదయం నుంచి 70 యంత్రాల ద్వారా డ్రెయిన్లలో పేరుకుపోయిన సిల్ట్ను పూర్తిగా తొలగించే పనులు చేపట్టినట్లు తెలిపారు. గత రెండు రోజులుగా ప్రత్యేక చర్యలు చేపట్టి డ్రెయిన్లలోని సిల్ట్ను తొలగిస్తున్నామని, నగరంలో ఎక్కడా నీరు నిలిచిపోకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. అదేవిధంగా నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, డ్రెయిన్ల శుభ్రత మరియు నీటి పారుదలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని మంత్రి ఆదేశించారు. ఈ పర్యటనలో ఇంజనీర్ ఇన్ చీఫ్ ప్రభాకర్, ఇంచార్జ్ కమిషనర్ ఏ రవీంద్రరావు, చీఫ్ ఇంజనీర్ పి సత్యకుమారి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నిర్మల గ్లోరీ, జోనల్ కమిషనర్ కె. షమ్మీ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



# మహాగణపతి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమన్వయంతో పనిచేయాలి
- కలెక్టర్ డీకే బాలాజి



మచిలీపట్నం: సెప్టెంబరు 12,(మనం న్యూస్): మంగినపూడి బీచ్ తీరంలో సెప్టెంబర్ 14 నుంచి నిర్వహించనున్న మహాగణపతి ఉత్సవాలకు సంబంధించి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం తన క్యాంపు కార్యాలయం నుంచి వివిధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ శాఖల వారీగా చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించి పలు కీలక సూచనలు చేశారు. ఉత్సవ ప్రాంగణంలో విద్యుత్ భద్రత విషయంలో ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా విద్యుత్ దీపాలు, వైరింగ్ తదితరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎలక్ట్రికల్ సేఫ్టీ అధికారులతో తనిఖీలు చేయించి భద్రతా ధ్రువీకరణ పొందాలని కలెక్టర్ ఆదేశించారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో సిబ్బంది, వాహనాలను అందుబాటులో ఉంచుతున్నట్లు అధికారులు తెలిపారు. అవసరమైన వారికి వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉదయం నుంచి కార్యక్రమం ముగిసే వరకు రెండు షిఫ్టుల్లో వైద్యులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులతో కూడిన బృందాలు విధుల్లో ఉంటాయని, అంబులెన్సు కూడా అందుబాటులో ఉంచుతున్నట్లు అధికారులు కలెక్టర్కు వివరించారు. భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున జన సమూహ నియంత్రణ, ట్రాఫిక్ రెగ్యులేషన్కు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పోలీసు అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా జనసందోహాన్ని నియంత్రించేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, వాహనాల రాకపోకలు సజావుగా సాగేలా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. విగ్రహాల నిమజ్జనం కోసం గిలకలదిండి హార్బర్ ప్రాంతాన్ని వినియోగిస్తున్న నేపథ్యంలో అక్కడ అవసరమైన బారికేడింగ్, లైటింగ్ తదితర ఏర్పాట్లను కలెక్టర్ సమీక్షించారు. అక్కడ అవసరమైన కనీస భద్రతా ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులు స్వయంగా ప్రదేశాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించాలని సూచించారు. నిమజ్జన ప్రాంతంలో మత్స్యశాఖ, మెరైన్ పోలీసుల సమన్వయంతో మత్స్యకారులు, పడవలు, స్విమ్మర్లను లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్లతో సిద్ధంగా ఉంచుతున్నట్లు అధికారులు తెలిపారు. భక్తులకు నాణ్యమైన తాగునీరు, తగినన్ని మరుగుదొడ్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తాగునీటి నాణ్యతను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, సరఫరా ప్రాంతాల్లో బాధ్యతాయుత సిబ్బందిని నియమించి నాణ్యతను నిర్ధారించాలని ఆదేశించారు. పారిశుధ్య చర్యల్లో భాగంగా ప్రధాన రహదారులు, పరిసర ప్రాంతాల్లో బుష్ క్లియరెన్స్, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు తదితర పనులు దాదాపు 95 శాతం పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి ఉత్సవాలు జరిగే అన్ని రోజులూ పారిశుధ్యాన్ని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ఉత్సవాల సందర్భంగా పది రోజుల పాటు ప్రతిరోజూ సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పర్యాటక శాఖ అధికారులు తెలిపారు. భక్తుల రాకపోకలకు ఆర్టీసీ ద్వారా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రారంభంగా రెండు బస్సులను నడిపి భక్తుల రద్దీని బట్టి అవసరమైన మేరకు బస్సుల సంఖ్యను పెంచుతామని తెలిపారు. బస్సుల టర్నింగ్, పార్కింగ్ ప్రాంతాలను పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని నిర్ణయించాలని కలెక్టర్ సూచించారు. ఉత్సవాలకు వచ్చే ప్రతి భక్తుడికి సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ డీకే బాలాజీ స్పష్టం చేశారు. చివరి నిమిషంలో తలెత్తే సమస్యలకు కూడా తక్షణమే స్పందించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి చిన్నపాటి లోపం కూడా పెద్ద సమస్యగా మారకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో బందరు ఆర్డిఓ కే సాంబశివరావు, కార్యక్రమ నోడల్ అధికారి డిఆర్డిఏ పీడీ హరిహరినాథ్, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వినాయకచవితి పటిష్ట ఏర్పాట్లు



గుంటూరు, సెప్టెంబర్,12,(మనం న్యూస్): శనివారం లాలాపేట పోలీస్ స్టేషన్ నందు గుంటూరు ఈస్ట్ డి. యస్పి. టి. సీతారామ్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీలు వారితో సమావేశం నిర్వహించి తగు సూచనలు ఇవ్వడం జరిగినది. గణేష్ విగ్రహ ప్రతిష్ఠకు సంబంధిత అనుమతులు ముందుగానే పొందాలి. లౌడ్స్పీకర్లు/సౌండ్ సిస్టమ్ను అనుమతించిన సమయం మరియు శబ్ద పరిమితుల్లోనే ఉపయోగించాలి.ట్రాఫిక్కు, ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా మండపాలను ఏర్పాటు చేయాలి. విద్యుత్ వైర్లు, జనరేటర్లు, దీపాల విషయంలో అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవాలి. మండపాల వద్ద స్వచ్ఛంద సేవకులను ఏర్పాటు చేసి జనసమ్మర్దాన్ని నియంత్రించాలి. మద్యం సేవించి ఊరేగింపులు, డీజేలు నిర్వహించడం మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం నిషేధం. ఊరేగింపుల సమయంలో ఇతర మతాల ప్రార్థనా స్థలాలు, ఆసుపత్రులు, పాఠశాలలు తదితర ప్రాంతాల్లో శాంతిభద్రతలకు భంగం కలగకుండా వ్యవహరించాలి. మహిళలు, పిల్లలు మరియు వృద్ధుల భద్రతకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు సమాచారం అందించాలి.

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో గుంటూరు పేరు రికార్డ్స్‌లో నమోదయ్యేలా కృషి చేసిన నగర కమిషనర్‌ను అన్నమయ్య సేవా సమితి ట్రస్ట్ సభ్యులు అభినందించారు



**గుంటూరు నగర పాలక సంస్థ సెప్టెంబర్ 12 (మనంప్రతినిధి):** వాయు కాలుష్య నియంత్రణలో విశేష ప్రతిభ కనబరిచి, కేంద్ర పర్యావరణ శాఖ నిర్వహించిన స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026 లో గుంటూరు నగరం జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించినందుకు మరియు విద్యార్ధులకు పర్యావరణం యొక్క ప్రాధాన్యత అర్ధమయ్యేలా ఏక కాలంలో 25 వేల మంది విద్యార్ధుల చేత 25 వేల మట్టి గణపతి విగ్రహాలను తయారు చేయించి వరల్ బుక్ ఆఫ్ రికారడ్స్ లో గుంటూరు పేరు రికారడ్స్ లో నమోదయ్యేలా కృషి చేసిన నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ను అన్నమయ్య సేవా సమితి ట్రస్ట్ సభ్యులు అభినందించారు.శనివారం అన్నమయ్య సేవ సమితి ట్రస్ట్ సభ్యులు కమిషనర్ నగర పాలక సంస్థలోని ఆయన ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి, వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమను అందజేసి అభినందించారు.అనంతరం నార్ల ఆడిటోరియం యొక్క డిపిఆర్ ను కమిషనర్ కు అందజేసి,నార్ల ఆడిటోరియం అభివృద్ధికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కార్యదర్శి బోర్రా ఉమామహేశ్వర రావు, కోశాధికారి యడ్లపాటి అశోక్ కుమార్,అడుసుమల్లి సుధాకర్,వాసిరెడ్డి జయరాం, యన్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జంక్షన్‌లో గ్రీనరీ అభివృద్ధికి పటిష్టమైన చర్యలు

### సెక్రటరీ పోట్రు సురేష్ కుమార్



**హనుమాన్ జంక్షన్: సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ):** గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్‌లో పచ్చదనం-పరిశుభ్రత లో భాగంగా శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాలమేరకు హనుమాన్ జంక్షన్ సెంటర్ నుండి డివైడర్ మధ్యలో లో ఉన్న గ్రీనరిని పంచాయతీ సెక్రటరీ సురేష్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని శనివారం హనుమాన్ జంక్షన్ టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాస్ పర్యవేక్షించారు. సంతృప్తి వ్యక్తం చేశారు.

## వినాయక చవితి సెలవు సందర్భంగా సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లేదు

**విజయవాడ,సెప్టెంబర్,12,(మనం న్యూస్):** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఈ సోమవారం (14-09-2026) వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడంతో, ఆ రోజు నిర్వహించాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లేదని కమిషనర్ శనివారం నాడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, తమ ఫిర్యాదులు మరియు వినతులను తదుపరి నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో సమర్పించాలని కమిషనర్ కోరారు.

## గణేష్ మండపాల వద్ద తీసుకొని వలసిన జాగ్రత్తలు మరియు నిమజ్జనం సమయంలో పాటించవలసిన నియమాలు పై అవగాహన కల్పించడం జరిగింది నగరంపాలెం పోలీసులు



**గుంటూరు సెప్టెంబర్ :12 (మనం న్యూస్ ప్రతినిధి )**శనివారం సాయంత్రం ఏటి అగ్రహారం రెండవ లైన్ లో ఆంజనేయస్వామి గుడి కళ్యాణ మండపము నందు నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ మండపాలు మరియు నిమజ్జనం కొరకు అప్లికేషన్లు పెట్టుకున్న ప్రజలను పిలిపించి వారికి మీటింగ్ ఏర్పాటు చేసి వారికి గణేష్ మండపాల వద్ద తీసుకొని వలసిన జాగ్రత్తలు మరియు నిమజ్జనం సమయంలో పాటించవలసిన నియమాలు పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటూరు పశ్చిమ కం గుంటూరు ట్రాఫిక్కు డీఎస్పీ అయిన బెల్లం శ్రీనివాసరావు , నగరంపాలెం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మునిపల్లి రాజేష్,నగరంపాలెం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్లు, ఫైర్ డిపార్ట్మెంట్ సబ్ ఇన్స్పెక్టర్ సూరిబాబు ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ నాయక్, సంయుక్తంగా పాల్గొనడం జరిగినది.

## అమృతలూరు మండలం పెదపూడి, పాంచాళవరం గ్రామాల్లో ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు పర్యటన



**గుంటూరు అమృతలూరు సెప్టెంబర్ :12 (మనం న్యూస్ ప్రతినిధి)** క్రీడా కోటాలో ఉద్యోగాలు పొందిన అభ్యర్ధులు.వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారానికి వాస్తవాలతో సమాధానం ఇచ్చిన క్రీడాకారులు - ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు.అమృతలూరు: అమృతలూరు మండలంలోని పెదపూడి, పాంచాళవరం గ్రామాల్లో వేమూరు శాసన సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు పర్యటించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం నిర్వహించిన 2025 మెగా డీఎస్సీలో క్రీడా కోటా ద్వారా ఎస్జీటీ ఉద్యోగాలు సాధించిన దొనేపూడి రాణి, జి. జీవనజ్యోతి కుటుంబాలను వారి ఇళ్లకు వెళ్లి కలుసుకున్నారు.ఉద్యోగాలు పొందిన క్రీడాకారులతో ముచ్చటించి, వారి క్రీడా ప్రయాణం, ఉద్యోగ సాధనకు సంబంధించిన వివరాలను తెలుసుకుని అభినందించారు. ఇటీవల మెగా డీఎస్సీ నియామకాలపై వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో,తమకు ఉద్యోగాలు ఎలా వచ్చాయో, తమ అర్హతలు ఏమిటో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులే స్వయంగా వెల్లడించారు. ఎలాంటి ఆర్థిక లావాదేవీలకు తావులేకుండా తమ క్రీడా ప్రతిభ, అర్హతల ఆధారంగా క్రీడా కోటాలో ఉద్యోగాలు సాధించామని వారు స్పష్టం చేశారు.బాక్సింగ్ కోటాలో మెరిట్తో టీచర్ ఉద్యోగం సాధించా - దొనేపూడి రాణి పెదపూడి గ్రామానికి చెందిన దొనేపూడి రాణి మాట్లాడుతూ.తాను బాక్సింగ్ క్రీడలో ప్రతిభ కనబరిచి, క్రీడా కోటాలో ఎస్జీటీ ఉద్యోగం సాధించానని తెలిపారు. ఆరో తరగతి నుంచే క్రీడలపై ఆసక్తి ఉందని, తన తండ్రి పీఈటీ కావడంతో ఆయన ప్రోత్సాహం, సహకారంతో బాక్సింగ్లో శిక్షణ పొందానన్నారు. తన క్రీడా ప్రతిభ, అర్హతల ఆధారంగానే ఉద్యోగం సాధించానని, ఉద్యోగం కోసం ఎలాంటి డబ్బులు చెల్లించలేదని స్పష్టం చేశారు.ప్రస్తుతం పొన్నూరు మున్సిపాలిటీలోని 27వ వార్డు శ్రీరామ మున్సిపల్ హైస్కూల్లో ఎస్జీటీగా విధులు నిర్వహిస్తున్నానని తెలిపారు. తమకు ఉద్యోగాలు కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్,కు కృతజ్ఞతలు తెలిపారు.తమలాంటి క్రీడాకారులు కష్టపడి సాధించిన విజయాలను రాజకీయ ప్రచారంలో భాగంగా అనుమానించేలా మాట్లాడటం బాధాకరమని, తమ క్రీడా ప్రతిభ, అర్హతలే తమ ఉద్యోగ సాధనకు నిదర్శనమని రాణి పేర్కొన్నారు.మాకు కూటమి ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చి గౌరవించింది జీవనజ్యోతి.పాంచాళవరం గ్రామానికి చెందిన జి. జీవనజ్యోతి మాట్లాడుతూ.. తాను బ్యాడ్మింటన్ క్రీడలో రాష్ట్ర స్థాయిలో ప్రాతినిధ్యం వహించానని, 2025లో నిర్వహించిన మెగా డీఎస్సీలో క్రీడా కోటా ద్వారా ఎస్జీటీ ఉద్యోగం సాధించానని తెలిపారు.ఉపాధి కోసం గతంలో వాలంటీర్గా పనిచేశానని, అయితే కూటమి ప్రభుత్వం తన క్రీడా ప్రతిభను గుర్తించి టీచర్ ఉద్యోగం ఇచ్చి గౌరవించిందని చెప్పారు. ఉద్యోగం కోసం తాము ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని స్పష్టం చేశారు.తనకు ఉద్యోగం వచ్చిన వాస్తవ పరిస్థితులు తెలిసినప్పటికీ, ఉద్యోగాలపై అనవసరమైన ఆరోపణలు చేయడం బాధాకరమని అన్నారు. తమలాంటి క్రీడాకారుల ప్రతిభను,కష్టాన్ని రాజకీయ ప్రచారానికి ఉపయోగించకుండా గౌరవించాలని కోరారు.ప్రస్తుతం పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం,వజ్రాలపాడు గ్రామంలోని ఎంపీపీఎస్ వజ్రాలపాడు పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ నిబద్ధత.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, యువత భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టితో పనిచేస్తున్నారని అన్నారు. గతంలో ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూసిన నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించడం కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించడంతో పాటు, ప్రతిభ, అర్హతలకు ప్రాధాన్యతనిస్తూ నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,పరిపాలనా అనుభవం,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ప్రజా సంక్షేమంపై నిబద్ధత, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ , విద్యా, ఉపాధి రంగాలపై ప్రత్యేక దృష్టి కారణంగా యువతకు కొత్త అవకాశాలు అందుతున్నాయని అన్నారు.

### వైసీపీ ప్రచారానికి అభ్యర్థులే ప్రత్యక్ష సమాధానం.

మెగా డీఎస్సీపై రాజకీయ ఆరోపణలు చేయడం ఒక ఎత్తయితే,ఆ ప్రక్రియ ద్వారా ఉద్యోగాలు పొందిన అభ్యర్థుల వాస్తవ అనుభవాలను తెలుసుకోవడం మరో ముఖ్యమైన అంశమని ఎమ్మెల్యే అన్నారు.క్రీడా కోటాలో ఉద్యోగం పొందిన రాణి,జీవనజ్యోతి తమ అర్హతలు, క్రీడా ప్రతిభ, ఉద్యోగ సాధనకు సంబంధించిన వివరాలను స్పష్టంగా వెల్లడించారని తెలిపారు. ఉద్యోగాలు పొందిన అభ్యర్థులే తమకు ఎలాంటి డబ్బులు చెల్లించలేదని చెబుతున్నప్పుడు, ఆధారాలు లేకుండా వారిపై అనుమానాలు వ్యక్తం చేయడం సరికాదని అన్నారు.ప్రభుత్వ నియామకాలపై ఎవరికైనా సందేహాలు ఉంటే వాటిని సంబంధిత అధికారిక వేదికల ద్వారా ఆధారాలతో పరిశీలించవచ్చని, అయితే ప్రతిభతో ఉద్యోగాలు సాధించిన నిరుద్యోగ యువతను రాజకీయ విమర్శలకు లక్ష్యంగా చేయడం మాత్రం తగదని పేర్కొన్నారు. వైసీపీ చేస్తున్న ప్రచారానికి క్రీడా కోటాలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులే తమ అనుభవాలను వెల్లడిస్తూ సమాధానం ఇచ్చారని నక్కా ఆనంద బాబు గారు అన్నారు. ప్రతిభతో ఉద్యోగాలు సాధించిన యువతను ప్రోత్సహించడం, వారి విజయాలను గౌరవించడం రాజకీయాలకు అతీతంగా అందరి బాధ్యత అని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో చూపిస్తున్న నిబద్ధతను ప్రజలు గమనిస్తున్నారని,రాణి, జీవనజ్యోతి వంటి క్రీడాకారుల విజయాలు కూటమి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలకు ఉదాహరణగా నిలుస్తున్నాయని తెలిపారు. క్రీడా రంగంలో ప్రతిభ కనబరిచి ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన యువత మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలని ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన రాణి,జీవనజ్యోతి తమ ఇళ్లకు వచ్చి అభినందించిన ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు కి కృతజ్ఞతలు తెలిపారు.తమ క్రీడా ప్రయాణం,ఉద్యోగ సాధనకు సంబంధించిన వివరాలను ఆయనతో పంచుకున్నారు. తమపై వస్తున్న ప్రచారానికి తమ ఉద్యోగ సాధన, క్రీడా ప్రతిభే సమాధానమని స్పష్టం చేశారు.

## గుంటూరు గాంధీ పార్క్ ను సందర్శించిన నగర కమీషనర్



**గుంటూరు నగరపాలక సంస్థ సెప్టెంబర్ :12 (మనం న్యూస్ ప్రతినిధి )**నగర పాలక సంస్థ గాంధీ పార్క్ ప్రవేశ మార్గం వద్ద ఐ లవ్ గుంటూరు లైటింగ్ బోర్డును ఆకర్షనీయంగా ఉండేలా ఏర్పాటు చేయాలని నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ గాంధీ పార్క్ నందు పర్యటించి, పార్క్ పరిసరాలను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,గుంటూరు నగరంలోకి ప్రవేశ మార్గాలలో మరియు నగరంలో జనసందోహం అధికంగా ఉండే 6 ప్రాంతాలలో ప్రజలకు ఆకర్షనీయంగా ఉండేలా ఐ లవ్ గుంటూరు లైటింగ్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని, తొలుతగా గాంధీ పార్క్ వద్ద మరియు పొన్నూరు రోడ్డు ప్రవేశ మార్గం వద్ద ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం గాంధీ పార్క్ నందు పర్యటించి, గడ్డి ఎక్కువగా పెరిగిన ప్రాంతాలలో గ్రాస్ కటర్ తొ గడ్డిని ట్రిమ్ చేయాలని, అలాగే మరమ్మతులకు లోనైన మరియు నిరుపయోగంగా పడియున్న వస్తువులను నగర పాలక సంస్థ వెహికల్ షెడ్ నకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వాటర్ పౌంటేన్,వాటర్ ట్యాంక్, స్కేటింగ్ రింక్ నకు రంగులు వేయాలని,పార్కులో మరమ్మతులకు లోనైనా వాటికి మరమ్మతులు నిర్వహించి వాటికి రంగులు వేయాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో యస్.ఈ సుందర్రామి రెడ్డి, డి.ఈ.ఈ చైతన్య, ఏ.ఈ నారాయణ, గాంధీ పార్క్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల ప్రజల కోసం జీవితాంతం పోరాడిన నాయకులు మామిళ్ళపల్లి మాలకొండయ్య,గుర్రం బ్రహ్మయ్య



గుంటూరు సెప్టెంబర్ :12 (మనం న్యూస్ ప్రతినిధి ): మట్టి గణపతిని పూజిద్దాం. పర్యావరణాన్ని కాపాడుకుందాం.భవిష్యత్ తరాలను రక్షించుకుందాం. ఆకిటి అరుణ్ కుమార్, సిపిఐ గుంటూరు నగర కార్యదర్శి. భారత కమ్యూనిస్టు పార్టీ గుంటూరు నగర సమితి ఆధ్వర్యంలో నేడు కొత్తపేటలోని మల్లయ్య లింగం భవన్ లో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ గుంటూరు నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ మామిళ్ళపల్లి మాలకొండయ్య 43,గుర్రం బ్రహ్మయ్య 45 వ వర్ధంతి కార్యక్రమాన్ని సెప్టెంబర్ 13వ తేదీ శారద కాలనీలోని మాలకొండయ్య స్తూపం వద్ద ఉదయం 10:00 గంటలకు జరుగుతుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ గుంటూరు నగరంలో గూడు లేని పేదలను సమీకరించి శారదా కాలనీ, సంజీవనగర్, మాలకొండయ్య కాలనీ తదితర కాలనీల నిర్మాణంలో కీలక పాత్ర పోషించినటువంటి మహానాయకుడు కామ్రేడ్ మాలకొండయ్య, గుర్రం బ్రహ్మయ్య ని ఆయన అన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ గా ఎన్నిక కాబడి చట్టసభలలో సైతం ప్రజల సమస్యల పైన గల మెత్తిన మహానాయకుడని వారున్నారు.సిపిఐ ఆధ్వర్యంలో రేపు అనగా సెప్టెంబర్ 13 ఉదయం7:00 గంటలకు కృష్ణ నగర్ మెయిన్ రోడ్డు లో గల చంద్ర రాజేశ్వరరావు పార్కు నందు, సాయంత్రం 4:00 గంటలకు కొత్తపేటలోని మల్లయ్య లింగం భవన్ వద్ద ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని వారు పిలుపునిచ్చారు. కృత్రిమమైనటువంటి రంగులు, రసాయనాల వల్ల నీరు, పర్యావరణం పూర్తిగా కలుషితమవుతూ సమస్త మానవాళికి హానికరంగా మారుతుందని ప్రజలు సైతం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్,కృత్రిమమైన రంగులు, రసాయనాలు కలిగినటువంటి విగ్రహాలను వాడకుండగా మట్టి గణపతి విగ్రహాలను పూజిస్తూ పర్యావరణాన్ని,భవిష్యత్తు తరాలను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో సిపిఐ గుంటూరు నగర కమిటీ సభ్యులు నూతలపాటి చిన్న, జి. సురేష్ బాబు,రావుల అంజిబాబు, గుండుబోయిన లక్ష్మి,బి. వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

# కొండకావూరులో రూ.2.33 కోట్లతో కరివేపాకు ప్రాసెసింగ్ ప్లాంట్కు శంకుస్థాపన చేసిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు



పల్నాడు నరసరావుపేట సెప్టెంబర్ :12 (మనంప్రతినిధి): మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ప్రాసెసింగ్ ప్లాంట్ల ఏర్పాటు.రైతులు పండించిన పంటకు వాల్యూ ఎడిషన్ ద్వారానే అదనపు ఆదాయం.పార్లమెంట్ పరిధిలోని 28 మండలాల్లో క్లస్టర్ల ద్వారా పరిశ్రమలు. పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కొండకావూరు గ్రామంలో రూ.2.33 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న కరివేపాకు (కర్రీ లీవ్స్) ప్రాసెసింగ్ ప్లాంట్కు శనివారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చేదలవాడ అరవిందబాబు, ముఖ్య అతిథులుగా హాజరై భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ.మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలన్న ఉద్దేశంతోనే కొండకావూరులో కరివేపాకు స్థాపించామన్నారు. మహిళలు,స్వయం సహాయక సంఘాల సభ్యులు ఈ ప్రాసెసింగ్ ప్లాంట్ను తమ సొంత వ్యాపారంగా భావించి బాధ్యతతో ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఎక్కడో దూరప్రాంతాల నుంచి వచ్చే బ్రాండెడ్ ఉత్పత్తులను కొనుగోలు చేసే బదులు, మనకు అందుబాటులో ఉన్న కరివేపాకుతో పొడులు, మసాలాలు తయారు చేసి సొంత బ్రాండింగ్తో నరసరావుపేట మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో విక్రయించుకోవచ్చని తెలిపారు.రైతులు పంటను నేరుగా కిలో పది రూపాయలకు అమ్ముకోవడం కంటే, ప్రాసెసింగ్ చేసి వాల్యూ ఎడిషన్ చేయడం ద్వారా ఐదారు రెట్ల అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు.మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని,ఈ ప్లాంట్ ఏర్పాటుకు రూ.2.33 కోట్ల వ్యయంలో దాదాపు 70 శాతం సబ్సిడీతో పాటు కోట్ల రూపాయల విలువైన భూమిని కూడా కేటాయించామని ఎంపీ పేర్కొన్నారు.ప్లాంట్ నిర్మాణంతో పాటు మహిళలకు ప్రాసెసింగ్,మార్కెటింగ్ విధానాలపై ప్రత్యేక శిక్షణ కూడా ఇస్తామన్నారు. నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండలంలో ఒక క్లస్టర్ చొప్పున మొత్తం 28 మండలాల్లో ఈ తరహా యూనిట్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మహిళలు సొంతంగా ఆదాయం ఆర్జించి ఆర్థికంగా స్థిరపడాలనే లక్ష్యంతోనే ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని, ఈ అవకాశాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఎఫ్ పి ఓ ప్రతినిధులు మరియు కొండకావూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నగరంలో ప్రజలకు ఆహ్లాదంతో కూడిన వినోదాన్ని పంచేందుకు 6 ప్రాంతాలలో విభిన్నమైన థీమ్ లతో పార్కులను,21 ప్రాంతాల్లోని ఓపెన్ స్పేస్ లను నైబర్హుడ్ పార్కులుగా అభివృద్ధి



గుంటూరు నగర పాలక సంస్థ సెప్టెంబర్ :12 (మనం న్యూస్ ప్రతినిధి )నవ గుంటూరులో భాగంగా నగరంలో నిర్మించతలపెట్టిన థీం పార్కులు, పబ్లిక్ టాయిలెట్లు, నైబర్ హుడ్ పార్కుల అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించి అక్టోబర్ నెలాఖరు నాటికి పూర్తి చేసి నగర ప్రజలకు అందుబాటులోకి తేవాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ అధికారులను ఆదేశించారు. శనివారం నగర పాలక సంస్థలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంజనీరింగ్, పట్టణ ప్రణాలిక మరియు కాంట్రాక్టర్లతో ప్రాజెక్ట్ అభివృద్ధి పనుల పురోగతి పై ప్రతేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,నగరంలో ప్రజలకు ఆహ్లాదంతో కూడిన వినోదాన్ని పంచేందుకు 6 ప్రాంతాలలో విభిన్నమైన థీమ్ లతో పార్కులను,21 ప్రాంతాల్లోని ఓపెన్ స్పేస్ లను నైబర్హుడ్ పార్కులుగా అభివృద్ధి చేయనున్నామన్నారు.సదరు పార్కులలో ప్రజలకు పచ్చదనం,వాకింగ్ ట్రాక్లు, బెంచీలు మరియు పిల్లల ఆట స్థలాలను ఏర్పాటు చేయనున్నామన్నారు.కొన్ని పార్కుల అభివృద్ధి పనులకు ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని,ఆయా పనులను త్వరితగతిన ప్రారంబించాలని, మిగిలిన వాటికి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి అక్టోబర్ నెలాఖరునాటికి పనులు పూర్తి చేసేలా రోజు వారీ పనులు పురోగతికి సంబంధించిన షెడ్యులు తయారు చేసుకోవాలని ఆదేశించారు.సదరు పనులను ఇంజనీరింగ్ మరియు పట్టణ ప్రణాళిక అధికారులు సంయుక్తంగా పూర్తి చేయాలని,పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి సమస్యలేమైనా ఉంటె వెంటనే వాటిని పూర్తి చేయాలని,పార్కునకు సంబంధించిన స్తలాలను సర్వే చేయించి,బౌండరీలు నిర్దేశించి, త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పార్కుల యందు వాకింగ్, జిమ్ చేయటానికి వచ్చే స్థానిక ప్రజలతో అసోసియేషన్లను ఏర్పాటు చేసి,పార్కుల అభివృద్దిలో వారి భాగస్వామ్యం ఉండేలా చూడాలన్నారు.ముఖ్యంగా నగరంలో పారిశుధ్య ప్రమాణాలు పెంచి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు జనసందోహం అధికంగా ఉండే 30 ప్రదేశాలలో ఆధునిక పబ్లిక్ టాయ్ లెట్స్ నిర్మాణాన్ని చర్యలు తీసుకున్నామని, వాటిని కూడా అక్టోబర్ నెలాఖరు నాటికి నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. ఈ టాయ్ లెట్స్ ల్లో పురుషులు,మహిళలకు ప్రత్యేక వసతులతో పాటు దివ్యాంగులకు అనుకూలమైన డిజైన్, నిరంతర నీటి సరఫరా, హ్యాండ్ వాషింగ్ సౌకర్యం, మెరుగైన వెంటిలేషన్, విద్యుత్ మరియు పక్కా మురుగునీటి నిర్వహణ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని,వాటి నిర్మాణానికి కూడా టెండర్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే నగరంలోని బరియల్ గ్రౌడ్స్ లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని,వాటిని స్థానిక ఏఈ లు క్షేత్ర స్తాయిలో పరిశీలించి, అవసరమైన పనులు నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమావేశంలో ఎస్ఈ సుందర్రామిరెడ్డి,డిసిపి సూరజ్ కుమార్,ఈఈలు విష్ణు, వేణుగోపాల్,ఏసిపి రెహమాన్,డిఈఈలు,ఏఈలు, కాంట్రాక్టర్లు,కన్సల్టెంట్లు పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్ లో దోమల నివారణకు చర్యలు చేపట్టిన సెక్రటరీ పి. సురేష్




హనుమాన్ జంక్షన్: సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ): మండల కేంద్రమైన బాపులపాడు గ్రామంలో ఇటీవల దోమల బెడద ఎక్కువ కావడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో బాపులపాడు ఎం డి ఓ తోట తిరుమల త్రినాధరావు పర్యవేక్షణలో గ్రామ పంచాయతీ సెక్రటరీ పోట్రు సురేష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఫాగింగ్ యంత్రంతో దోమల నిర్మూలన చర్యలు చేపట్టారు. గ్రామంలోని తారకరామా నగర్ తో పాటు ప్రధాన వీధులు,మురుగు కాలువలు,నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో ఫాగింగ్ దగ్గరుండి చేయించారు. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు సెక్రటరీ సురేష్ కుమార్ తెలిపారు. అలాగే గ్రామంలోని ప్రతి వార్డ్ లోనూ దోమల నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజా ఆరోగ్యానికి సంబంధించి చర్యలు తీసుకుంటున్న సెక్రటరీ ని గ్రామస్తులు అభినందించి హర్షం వ్యక్తం చేసారు. ఇలాంటి చర్యలు తరచూ చేపట్టాలని కోరారు. ఆరోగ్య సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పారిశుధ్య పనులు కూడా ముమ్మరం చేయాలని సెక్రటరీకి విజ్ఞప్తి చేశారు.

# గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యం జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా నిర్వహించబడింది

గుంటూరు సెప్టెంబర్ :12 (మనం న్యూస్ ప్రతినిధి )జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు మరియు ఆంధ్రప్రదేశ్ హై కోర్టు పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ డి . రమేష్ సమర్ధవంతమైన మార్గదర్శకత్వంలో ,గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బి.సాయి కల్యాణ చక్రవర్తి, చురుకైన నాయకత్వంలో , గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యం లో ది . 12.09.2026 న జిల్లా కోర్టు ప్రాంగణం లో జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, మాట్లాడుతూ చాలాకాలంగా పెండింగ్ లో ఉన్న మరియు అధిక విలువ కలిగిన అనేక కేసులు పరస్పర అంగీకారంతో పరిష్కరించబడ్డాయని కేసులను సులభంగా త్వరితగతిన మరియు ఖర్చు లేకుండా పరిష్కరించేందుకు జిల్లా వ్యాప్తంగా 46 బెంచిలను మరియు జిల్లా కోర్ట్ లో 16 బెంచిలను ఏర్పాటు చేసారు. ప్రధాన విజయాలు :1. 24 భూ సేకరణ అప్పీళ్ల పరిష్కారం - నాలుగు దశాబ్దాల అనంతరం రైతులకు ఊరట:గుంటూరు జిల్లా ,గురజాల మండలంలోని పదవ అదనపు జిల్లా కోర్టు పరిధి లో ఉన్న అప్పీల్ సూట్ నెం . 10/2022 నుండి 33/2022 వరకు గల 24 భూసేకరణ అప్పీళ్లు విజయవంతంగా పరిష్కరించబడ్డాయి . ఈ అప్పీళ్లు మాచర్ల మండలం , కొత్తపల్లి గ్రామంలోని 400/220 ఓగ సబ్ స్టేషన్ ఏర్పాటు కోసం 1983 సంవత్సరంలో సేకరించిన 71 ఎకరాల . 51 సెంట్ల భూమికి సంబంధించి తమ విలువైన వ్యయసాయ భూములు కోల్పోయిన రైతులకు నాలుగు దశాబ్దాలకు పైగా కొనసాగిన ఈ కేసుల పరిష్కారం పరస్పర అంగీకారంతో ముగియడం ద్వారా ప్రభావిత భూ యజమానులకు ఉపశమనం కలిగింది .2. 96 లక్షల విలువైన భారీ మోటారు ప్రమాద పరిహారం కేసు పరిష్కారం :గుంటూరు లోని నాల్గవ అదనపు జిల్లా కోర్టు పరిధిలో ఉన్న ఓ.గ్.క నెం.1880/2025 కేసు రూపాయలు 96,00,000/- (అక్షరాలా తొంబై ఆరు లక్షలు) లకు పరిష్కరింపబడినది . ఈ కేసు మంగళగిరి 16 రహదారిపై 14.11.2025 తేది మధ్యాహ్నం జరిగిన ఘోరమైన మోటారు వాహన ప్రమాదం లో దేవరపల్లి జయంత్ మరణించగా వారి తల్లిదండ్రులైన దేవరపల్లి పార్వతి దేవి ,దేవరపల్లి పోతు రాజు లకు 96,00,000/- పరిహారాన్ని అందజేశారు. పెటిషనర్ తరపున శ్రీ షేక్ ఏసోబు ,న్యాయవాది హాజరుకాగా , ఇన్సూరెన్స్ కంపెనీ తరపున ఎస్ .ఎ ఖాదర్ ,న్యాయవాది హాజరయ్యారు.3. తోబుట్టువుల మధ్య 2 కోట్ల ఆస్థి విభజన వివాదం పరిష్కారం :గుంటూరు రెండవ అదనపు కోర్టు పరిధి లో ఉన్న ా.ట నెం . 571/2014 కేసు లో దీర్ఘ కాళికా ఆస్థి విభజన వివాదం కూడా పరస్పర అంగీకారంతో పరిష్కరింపబడినది .ఈ కేసులో తుది డిక్రీ పిటిషన్ కు సంబంధించిన వ్యవహారంలో సోదరీమణులు తమ ఆస్థి హక్కును వదలుకొని రూపాయలు 2,00,00,000/- (అక్షరాలా రెండు కోట్లు) స్వీకరించేందుకు అంగీకరించారు. ఈ పరిష్కారం ద్వారా కుటుంబ వివాదానికి సామరస్య పూర్వక ముగింపు లభించింది .4. కేవలం మూడు రోజుల్లో 5 లక్షల మోటారు ప్రమాద పరిహారం కేసు పరిష్కారం :గుంటూరులోని ప్రిన్సిపల్ జిల్లా కోర్టు పరిధిలో ఉన్న ఓ.గ్.క నెం.1509/2026 మోటారు ప్రమాద పరిహారం కేసు పరిహారానికి పిటీషన్ దాఖలు చేసిన తేదీ నుండి కేవలం మూడు రోజుల్లోనే పరిష్కరించి బాధితులకు రూపాయలు 5,00,000/- (అక్షరాలా ఐదు లక్షలు) అందించారు . ఈ లోక్ అదాలత్ లో కూడా సివిల్ కేసుల పరిష్కారంలో ముందుండి వరుసగా ఆరవ సారి కూడా ప్రథమ స్థానాన్ని సాధించడం జరిగింది, పరిష్కరించబడింది మొత్తం కేసులు :14587 ఇంకా కేసులు రాజీ జరుగుతున్నవి.ఈ జాతీయ లోక్ అదాలత్ ఫిసికల్ మరియు వర్చువల్ పద్దతిలో నిర్వహణకు సహకరించిన న్యాయవాదులకు , పోలీసుసిబ్బందికి , ప్రభుత్వ సంస్థలకు ,కక్షిదారులకు , న్యాయ సేవాధికార సంస్థ తరపున ధన్యవాదములు.



# మట్టి వినాయకుని పూజించండి



- పర్యావరణాన్ని కాపాడండి
- కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ

**గుంటూరు, సెప్టెంబర్ 12 : (మనం న్యూస్ ప్రతినిధి)** మట్టి వినాయకుని పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ పిలుపునిచ్చారు. సోమవారం వినాయక చవితి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మట్టి గణపతిని పూజించడం వలన పర్యావరణ హితంగా ఉంటుందన్నారు. రసాయనాలు గల రంగుల విగ్రహాలు వినియోగించడం ద్వారా పర్యావరణం, ముఖ్యంగా జలవనరులు కలుషితం అవుతాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ సొంత బాధ్యతగా భావించాలని అన్నారు. నిర్దేశిత ప్రదేశాల్లోనే నిమజ్జనం చేయాలి. విగ్రహాలను నిర్ణయించిన ప్రత్యేక నిమజ్జన ప్రదేశాల్లో మాత్రమే నిమజ్జనం చేయాలని కోరారు.ఈ మేరకు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (ఇౖఇఆ) విగ్రహాల నిమజ్జనానికి సంబంధించి మార్గదర్శకాలను జారీ చేసిందని చెప్పారు. సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించిన అనంతరం విగ్రహాలను జలాశయాలు, నీటి వనరుల్లో నిమజ్జనం చేయడం జరుగుతుందని, తద్వారా నీటి నాణ్యత దెబ్బతింటుందని అన్నారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాల్లోను పర్యావరణహిత విగ్రహాలను ఉపయోగించాలని సూచించడం జరిగిందని తెలిపారు. రంగులు వినియోగిస్తే పర్యావరణ హిత రంగులు మాత్రమే వినియోగించాలని అన్నారు. విగ్రహాల నిమజ్జనం సందర్భంగా నీటి నాణ్యత దెబ్బతినకుండా నివారించుటకు సి.పి.సి.బి మార్గదర్శకాలను అమలు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గిరిజన విద్యార్థులకు అరుదైన అవకాశం

- రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలవనున్న 10 మంది విద్యార్థులు
- న్యూఢిల్లీలోని 'అమత్ ఉద్యాన్' సందర్శించనున్న విద్యార్థులు



**అమరావతి, సెప్టెంబర్,12,(మనం న్యూస్):** కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ (ఎన్.ఈ.యస్.టి.యస్) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్లోని ఈఎంఆర్యస్ పాఠశాలలకు చెందిన 10 మంది ప్రతిభావంతులైన గిరిజన విద్యార్థులు న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్లో గల 'అమత్ ఉద్యాన్' సందర్శనకు ఎంపికయ్యారని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి ఎం. గౌతమి, ఐఎయస్. తెలిపారు. పర్యటనలో భాగంగా సెప్టెంబర్ 15న రాష్ట్రపతి భవన్, అమత్ ఉద్యాన్లను సందర్శించడంతో పాటు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారిని ప్రత్యక్షంగా కలిసే అరుదైన అవకాశాన్ని విద్యార్థులు పొందనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ విద్యార్థుల బందం సెప్టెంబర్ 13న విజయవాడ నుంచి న్యూఢిల్లీకి బయలు దేరనుంది. పర్యటనలో భాగంగా సెప్టెంబర్ 15న రాష్ట్రపతి భవన్, అమత్ ఉద్యాన్లను సందర్శించడంతో పాటు భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారిని ప్రత్యక్షంగా కలిసే అరుదైన అవకాశాన్ని విద్యార్థులు పొందనున్నారు.అలాగే సెప్టెంబర్ 16న న్యూఢిల్లీలోని పలు ముఖ్యమైన చారిత్రక, అధ్యయన ప్రాంతాలను సందర్శించే విద్యా మరియు అవగాహనా పర్యటన నిర్వహించ బడుతుంది. అనంతరం ఈ బందం సెప్టెంబర్ 17న న్యూఢిల్లీ నుంచి తిరిగి విజయవాడకు చేరుకోనుంది. విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించేందుకు ఒక మహిళా ఎస్కార్ట్ ఉపాధ్యాయురాలు కూడా ఈ బందంతో వెళ్లనున్నట్లు తెలిపారు.దేశ రాజధానిలోని అత్యున్నత సంస్థలను ప్రత్యక్షంగా సందర్శించడం ద్వారా గిరిజన విద్యార్థులకు సమాజంపై మెరుగైన అవగాహన కలగడమే కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, విద్యా ప్రగతి మరియు సమగ్ర వికాసానికి ఈ పర్యటన ఎంతగానో తోడ్పడుతుందని ఎం. గౌతమి అభిప్రాయపడ్డారు.

# హనుమాన్ జంక్షన్ లో దోమల నివారణకు చర్యలు చేపట్టిన సెక్రటరీ పి. సురేష్

హనుమాన్ జంక్షన్: సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ): మండల కేంద్రమైన బాపులపాడు గ్రామంలో ఇటీవల దోమల బెడద ఎక్కువ కావడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో బాపులపాడు ఎం డి ఓ తోట తిరుమల త్రినాధరావు పర్యవేక్షణలో గ్రామ పంచాయతీ సెక్రటరీ పోట్రు సురేష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఫాగింగ్ యంత్రంతో దోమల నిర్మూలన చర్యలు చేపట్టారు. గ్రామంలోని తారకరామా నగర్ తో పాటు ప్రధాన వీధులు,మురుగు కాలువలు,నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో ఫాగింగ్ దగ్గరుండి చేయించారు. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు సెక్రటరీ సురేష్ కుమార్ తెలిపారు. అలాగే గ్రామంలోని ప్రతి వార్డ్ లోనూ దోమల నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజా ఆరోగ్యానికి సంబంధించి చర్యలు తీసుకుంటున్న సెక్రటరీ ని గ్రామస్తులు అభినందించి హర్షం వ్యక్తం చేసారు. ఇలాంటి చర్యలు తరచూ చేపట్టాలని కోరారు. ఆరోగ్య సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పారిశుధ్య పనులు కూడా ముమ్మరం చేయాలని సెక్రటరీకి విజ్ఞప్తి చేశారు.



# ఏపీ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు పనితీరు భేష్

- జాతీయ ఉప సిఈవో డా. అబ్దుల్ ఖయూమ్ ప్రశంస
- విజయవాడలో అటవీశాఖతో ఉమ్మడి సమీక్ష
- రాజమండ్రిలో క్షేత్రస్థాయి పర్యటన
- ఏపీ సిఈవో ఆవుల చంద్రశేఖర్ కృషికి కితాబు



**విజయవాడ / రాజమండ్రి, సెప్టెంబర్ 12,(మనం ప్రతినిధి) :** సమగ్ర విధానంలో ఆంధ్రప్రదేశ్ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు (ఏపీఎంఏపీ) పనితీరు చాలా బాగుందని సీనియర్ ఐఎఫ్ఎస్ అధికారి, కేంద్ర ప్రభుత్వ ఆయుష్ శాఖ, జాతీయ ఔషధమొక్కల బోర్డు ఉప సీఈవో డాక్టర్ అబ్దుల్ ఖయూమ్ ప్రశంసించారు. కేంద్ర ఆయుష్ శాఖ, రాష్ట్ర అటవీ శాఖ, ఏపీఎంఏపీ బోర్డు అధికారులతో కలిసి శనివారం విజయవాడలో ఉమ్మడి సమీక్షాసమావేశాన్ని నిర్వహించారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం ఢిల్లీ నుంచి విజయవాడకు చేరుకున్న ఆయన శనివారం రాష్ట్రంలో బిజీబిజీగా గడిపారు. తొలుత విజయవాడలోని ఏపీఎంఏపి బోర్డు కార్యాలయాన్ని సందర్శించారు. రాష్ట్ర బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి (సిఈవో) ఆవుల చంద్రశేఖర్ సాగిస్తున్న నిరంతర కృషిని ప్రత్యేకంగా అభినందించారు. లండన్ మహానగరంలోని బ్రిటన్ పార్లమెంట్ హాల్ లో వరల్ బుక్ ఆఫ్ రికారడ్స్ వారి అంతర్జాతీయ అవార్డును చంద్రశేఖర్ అందుకోవడం స్ఫూర్తిదాయకమని కితాబునిచ్చారు. కార్యాలయంలోని ప్రయోగశాల, హెర్బల్ మ్యూజియమ్, విలువ ఆధారిత సేవలు, విత్తనాల గోడౌన్, పొందుపరిచిన జాబితా, సాగుబడి విధానం, బోర్డు వెబ్ సైట్, మొక్కలకు సంక్రమించే వ్యాధులు, పరిష్కారాలను సూచించే పుస్తకాలను జాతీయ ఉప సీఈవో సమగ్రంగా పరిశీలించారు. అవసరమైన యంత్రాలు, పనిముట్లు, పచ్చదనం, పరిశుభ్రతతో పాటు బోర్డు కార్యాలయ ప్రాంగణాన్ని సుందర నందనవనంగా తీర్చిదిద్దిన అధికారులు, సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. సిఈవో ఆవుల చంద్రశేఖర్ అధ్యక్షతన రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర బోర్డు కార్యక్రమాలను, ప్రతిపాదనలను, భవిష్యత్ ప్రణాళికలను జాతీయ ఉప సిఈవో క్షుణ్ణంగా పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ లోని వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ప్రత్యేక కోర్సులు ప్రవేశపెట్టడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. పలు వ్యవసాయ క్షేత్రాల్లో ఔషధ, సుగంధ మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించటం, రైతులకు విలువ ఆధారిత సేవలను అందించడాన్ని తెలుసుకుని ప్రశంసించారు. ఏపీ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు పనితీరును సీఈవో ఆవుల చంద్రశేఖర్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు. అనంతరం అరణ్యారామం, నర్సరీ, హెర్బల్ గార్డెన్ ను జాతీయ ఉప సిఈవో సందర్శించారు. అక్కడే గోడౌన్ వద్ద మొక్కను నాటి నీళ్లు పోశారు. తర్వాత చంద్రశేఖర్ తో కలిసి డా. అబ్దుల్ ఖయూమ్ రాజమండ్రిలో క్షేత్రస్థాయి పర్యటన సాగించారు. హెర్బల్ గార్డెన్, వాటర్ ప్లాంటేషన్, విలువ ఆధారిత సేవలు, ప్రయోగశాలలను ఆయన తనిఖీ చేశారు. ఆరోగ్యకర సమాజ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశేషకృషి సాగిస్తున్నాయని జాతీయ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు (ఎన్ఎంఏపీబి) ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి డా. అబ్దుల్ ఖయూమ్, రాష్ట్ర సిఈవో ఆవుల చంద్రశేఖర్ లు అన్నారు. వనాల్లోని అమూల్యమైన ఔషధ మొక్కల సంపదను కాపాడేందుకు అధికారులు, రైతులు సమిష్టికృషి సాగించాలని వారు పిలుపునిచ్చారు. అడవుల్లోని జీవవైవిధ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. వనాల్లో పెరిగే గడ్డి, ఆకులు, మొక్కలు, తీగలు, కందమూలాలు, పొదలు శాఖాహార జంతువులకు ఎంతో అవసరమన్నారు. ఆ జంతువుల రోగనిరోధక శక్తి కోసం, ఎలాంటి రసాయన మందులు లేని సహజమైన ఆహారమే వైద్యునిగా పనిచేస్తాయన్నారు. వాటి ఆవాసాలను అభివృద్ధి చేయాలని, ఔషధ గుణాలున్న గడ్డిని, మొక్కలను అగ్ని ప్రమాదాల నుండి కాపాడాలని సూచించారు. అడవుల మీద ఒత్తిడిని తగ్గించడానికి, స్మగ్లింగ్ ను నియంత్రించడానికి, తగిన పంటలు పండించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు కూడా తగిన శిక్షణ నిస్తున్నామన్నారు. నర్సరీల అభివృద్ధి నైపుణ్యాలను ప్రతి ఒక్కరూ పెంపొందించు కోవాలన్నారు. దాదాపు 22 రకాల మొక్కల ప్రాధాన్యతను ప్రయోగశాల పరిశోధనల ద్వారా గుర్తించి, క్యూఆర్ కోడ్ తో సహా అందుబాటులోకి తెచ్చామన్నారు. తులసి ఆకుల ప్రాధాన్యతను వివరిస్తూ ప్రోటీన్ గా, శరీరకణాల అభివృద్ధికి, స్పృహ కోల్పోయిన వారికి ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. వడదెబ్బ నుంచి రక్షించే గుణాలు మొక్కజొన్న ఆకుల్లో కూడా ఉన్నాయన్నారు. అశ్వగంధ లాంటి ఔషధ మొక్కల పెంపు మార్కెటింగ్ విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఈవో వివరించారు. కల్తీ ఆహార నివారణకు, ఆరోగ్యకర సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఏపి బోర్డు ఉప సీఈవో ప్రదీప్, ఇతర అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వేగంగా నీటి నిల్వల తొలగింపు - ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు




**విజయవాడ,సెప్టెంబర్,12,(మనం న్యూస్):** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలో వర్షాలు ప్రారంభమైన వెంటనే మాన్సూన్ రెస్పాన్స్ టీం అప్రమత్తమై వేగవంతమైన చర్యలు చేపట్టింది. వర్షపు నీరు నిలిచే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, వర్షం కురిసిన వెంటనే ఆయా ప్రాంతాల్లో నీటి నిల్వలను తొలగిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టింది. శనివారం ఉదయం నగరంలో వర్షం కురిసిన నేపథ్యంలో జోనల్ కమిషనర్లు, శాఖాధిపతులు, ఇంజినీరింగ్ మరియు పారిశుధ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. నీటి నిల్వలు ఏర్పడిన ప్రాంతాలను గుర్తించి, ఎయిర్టెక్ మెషిన్లను వినియోగించి వర్షపు నీటిని వేగంగా తొలగించారు. పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్, లబ్బీపేట, లో బ్రిడ్జి ప్రాంతం, నిర్మల కాన్వెంట్ రోడ్, బందర్ రోడ్ తదితర ప్రాంతాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి, నీటి నిల్వలు ఎక్కువసేపు ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టారు. వర్షం తగ్గిన వెంటనే అత్యల్ప సమయంలోనే నిల్వ ఉన్న నీటిని తొలగించి ట్రాఫిక్కు, పాదచారులకు, స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. వర్షాకాలంలో నగరంలో నీటి నిల్వలు ఏర్పడే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు. వర్షం ప్రారంభమైన వెంటనే స్పందించేలా మాన్సూన్ రెస్పాన్స్ టీంలను అప్రమత్తంగా ఉంచడంతో పాటు, అవసరమైన చోట్ల యంత్రాలను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు.




# మెగా డీఎస్సీ ప్రక్రియ పూర్తి పారదర్శకం

- రాత్రింబవళ్లు కష్టపడి ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల శ్రమను అవమానించడమే వైసీపీ నైజం
- అభ్యర్థుల భవిష్యత్తును అడ్డుకునేందుకు వైఎస్సార్సీపీ 335 పిటిషన్లు.. వైసిపి తీరుకు హైకోర్టు తీర్పు చెంపపెట్టు
- రోస్టర్, హారిజంటల్ రిజర్వేషన్లు, మెరిట్ ఆధారంగానే ఎంపికలు
- 148 రోజుల్లోనే 16,347 పోస్టుల భర్తీ కూటమి ప్రభుత్వ పారదర్శకతకు తార్కాణం
- డీఎస్సీ పై వైసీపీ వ్యవహరిస్తున్న తీరుని జనసేన ఖండిస్తోంది
- మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,సెప్టెంబర్,12,(మనం ప్రతినిధి):** గత కొన్ని రోజులుగా మెగా డీఎస్సీ పై అభూత కల్పనలు సృష్టించి, అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వైసీపీ తీరును జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శనివారం విజయవాడ తూర్పు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ' సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించింది. ఈ నేపథ్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు దక్కకూడదనే దుర్బుద్ధితో వైఎస్సార్సీపీ ఏకంగా 335 పిటిషన్లను హైకోర్టులో దాఖలు చేసింది. వైసీపీ ఎమ్మెల్సీ వేసిన పిల్ పై విచారణ చేపట్టిన హైకోర్టు.. బాధిత అభ్యర్థులు ఎవరూ కోర్టుకు రానప్పుడు మీకెందుకు ఆరాటం? అంటూ తీవ్రంగా మందలించింది. ఈ తీర్పు వైసీపీకి గట్టి చెంపపెట్టు వంటిది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించిన వెంటనే చేసిన మొదటి సంతకం మెగా డీఎస్సీపైనే. కేవలం 148 రోజుల రికార్డు వ్యవధిలో 16,347 పోస్టులను అత్యంత పారదర్శకంగా భర్తీ చేసి కూటమి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుంది. నోటిఫికేషన్, మెరిట్ లిస్టులు, ఆన్సర్ కీలు, గ్రీవెన్స్ పరిష్కారం వరకు ప్రతి అంశాన్ని పబ్లిక్ డొమైన్లో అందుబాటులో ఉంచాం. కేవలం మెరిట్ ర్యాంకు మాత్రమే కాకుండా అభ్యర్థి కేటగిరీ, పోస్టుల లభ్యత, రోస్టర్ పద్ధతి, హారిజంటల్ రిజర్వేషన్లు, మహిళలు, దివ్యాంగులు, క్రీడాకారులు, మాజీ సైనికుల నిబంధనలకు కట్టుబడి తుది ఎంపికలు జరిగాయి. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ, ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఏషియా గుర్తించిన వ్యూహాత్మకమైన 'బ్రిడ్జ్' క్రీడపై వైసీపీ నేతలు అవగాహన లేకుండా రాద్ధాంతం చేస్తున్నారు. ఈ క్రీడ ప్రాధాన్యతను అర్థం చేసుకోకుండా విషప్రచారం చేయడం వారి అజ్ఞానానికి నిదర్శనం.గత ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీ గ్రూప్స్ పరీక్షల నిర్వహణలో వైఫల్యం చెంది నిరుద్యోగులను మోసం చేశారు. జాబ్ క్యాలెండర్ పేరుతో ఐదేళ్లు కాలయాపన చేశారు. నాడు పరీక్షలు రాసిన అభ్యర్థులకు వైసీపీ తీవ్ర అన్యాయం చేసింది. గత కొన్ని రోజులుగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవాలు లేవు. 'జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని నాడు నిరుద్యోగులను మోసం చేసింది వైసీపీ కాదా?'. కానీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంతో పాటు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ త్వరలోనే మరో డీఎస్సీ నిర్వహిస్తామని ప్రకటించడంతో నిరుద్యోగ యువతలో కొత్త ఆశలు చిగురించాయి.రాజకీయ ఉనికి కోల్పోతామనే భయంతో రాత్రింబవళ్లు కష్టపడి ఉద్యోగాలు సాధించిన వేలాది మంది నిరుద్యోగుల శ్రమను వైసీపీ అవమానిస్తోందని, నిరాధారమైన ఆరోపణలు మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని మంత్రి కందుల దుర్గేష్ హెచ్చరించారు.




# కూటమి ధర్మంతో స్థానిక పోరుకు సిద్ధం



- మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,సెప్టెంబర్,12,(మనం ప్రతినిధి):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ధర్మాన్ని పాటిస్తూ భాగస్వామ్య పక్షాలన్నీ కలిసికట్టుగా పోటీ చేస్తాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. విజయవాడలోని భారతి నగర్ లో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన కూటమి సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), జనసేన పార్టీ తరపున తూర్పు నియోజకవర్గం, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ అమ్మిశెట్టి వాసు, బండి కోమలి, మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం విజయవాడ తూర్పు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈరోజు కూటమి పార్టీల సమన్వయ కమిటీ సమావేశాలు జరుగుతున్నాయి. కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీల మధ్య స్థానాల కేటాయింపును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ అధిష్టానం ఉమ్మడిగా నిర్ణయిస్తాయి.ఏ పార్టీకి ఎక్కడ బలం ఉందో పరిశీలించి, ఆ స్థానాల్లో సదరు పార్టీ పోటీ చేసేలా చర్యలు ఉంటాయి. ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా, అత్యంత స్పష్టతతో అంతిమంగా అధినేతల ఆమోదంతో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ముందుకు సాగుతుంది. ప్రజాస్వామ్య విలువల పట్ల అపరిమితమైన విశ్వాసం ఉన్న కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, ప్రజాస్వామ్యయుతంగా నిర్వహిస్తుంది. ఈ ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్తో కూటమి క్లీన్ స్వీప్ చేయడం ఖాయం.

మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలపై చేతులెత్తేసి, సాధారణ ఎన్నికల్లో పోటీ పడదామని వ్యాఖ్యానించడం 'దెయ్యాలు వేదాలు వల్లించినట్లు' ఉంది. 2021 స్థానిక ఎన్నికల్లో ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేసి, ఎక్కడా ఎన్నికలు జరగకుండా అడ్డుకుని, దౌర్జన్యంగా ఏకగ్రీవాలు చేసుకున్న చరిత్ర వైసీపీది. నాడొక న్యాయం, నేడొక న్యాయమా అని ప్రశ్నించారు.

### జనసేన పార్టీ కోఆర్డినేటర్లు, సపోర్ట్ టీంతో సమావేశం

సమన్వయ సమావేశం అనంతరం విజయవాడ తూర్పు నియోజకవర్గం జనసేన కార్యాలయంలో జనసేన పార్టీకి సంబంధించి ఎంపిక చేసిన కోఆర్డినేటర్లు, కోఆర్డినేటర్ టీం మరియు సపోర్ట్ టీంతో మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా చర్చించి ఎన్నికల కార్యాచరణపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు అమ్మిశెట్టి వాసు, బొలిశెట్టి శ్రీకాంత్, బండి కోమలి, చెరుకుమిల్లి సురేష్, వేమన కిషోర్ కుమార్, తాటి శివకృష్ణ, చింతలపాటి వెంకటకృష్ణ, రుద్ర శేఖర్ నాయుడు, గాదిరెడ్డి పూర్ణ చంద్రరావు, కొప్పిరెడ్డి సూర్యనారాయణ, పాయింట్ ఆఫ్ కాంటాకట్స్ అక్కల గాంధీ, బొలిశెట్టి వంశీకృష్ణ, తంబళ్లపల్లి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.